నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
సోమవారం
29.12.2025

# మందమర్రి ఏరియా సందర్శించిన కే. వెంకటేశ్వర్లు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మందమర్రి డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కే.వెంకటేశ్వర్లు ఆదివారం తన పర్యటనలో భాగంగా మందమర్రి ఏరియాను జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ఆధ్వర్యంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఏరియా అధికారులతో కలిసి సోలార్ పవర్ ప్రాజెక్ట్ బ్యాటరీ స్టోరేజ్ సిస్టం పరిశీలించారు. పవర్ ప్రాజెక్టు కు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేకే2 ఉపరితల ప్రాజెక్ట్ సందర్శించి అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి మల్లయ్య, ఏరియా ఇంజనీర్ జీ.ఝా, మేనేజర్ కే.రామరాజు పాల్గొన్నారు.




# యువత నమ్మకాన్ని వమ్ము చేయను
## - కృతజ్ఞతలు తెలిపిన నవ యువ నాయకుడు

- దాల్మాపల్లి ఉప సర్పంచ్ హరి ప్రసాద్.



**ఎల్లారెడ్డి, నీలగిరి వార్త ప్రతినిధి:**

దాల్మల్మాపల్లి గ్రామ సమగ్ర అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన గ్రామ ఉపసర్పంచ్ హరి ప్రసాద్ స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో పురం దీవెన పాల్గొన్నారు. గ్రామంలో తనను ఉపసర్పంచ్‌గా అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు గ్రామ ప్రజలకు, ముఖ్య ంగా యువతకు ఆయన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

**యువత నమ్మకమే నా బలం:**

ఈ సందర్భంగా హరి ప్రసాద్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో గెలిపించిన గ్రామ ప్రజల రుణాన్ని అభివృద్ధి పనుల ద్వారా తీర్చుకుంటానని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామ యువత తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము కానివ్వనని, వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే తన ప్రథమ కర్తవ్యమని ఉద్ఘాటించారు.

**అభివృద్ధే లక్ష్యంగా ముందడుగు:**

గ్రామంలో మౌలిక వసతుల కల్పన, సి.సి. రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారం మరియు వీధి దీపాల ఏర్పాటు వంటి పనులను సర్పంచ్ మరియు వార్డు సభ్యుల సమన్వయంతో పూర్తి చేస్తానని వెల్లడించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి అందేలా నిరంతరం పర్యవేక్షిస్తానని చెప్పారు. దాల్మల్మాపల్లిని మండలంలోనే ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామస్తులందరూ సహకరించాలని ఆయన కోరారు.

# సర్పంచుల సమక్షంలో మీసాన్‌పల్లి సర్పంచ్‌కు శాలువాతో సత్కారం

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి.**

ఎల్లారెడ్డి మండలం మీసాన్‌పల్లి గ్రామ నూతన సర్పంచ్‌గా ఇటీవల ఎన్నికైన మైసయ్య మరియు పాలకవర్గ సభ్యులకు అభినందనల వెల్లువ కొనసాగుతోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ నాయకులు కురుమ సాయిబాబా గ్రామాన్ని సందర్శించి, నూతన సర్పంచ్‌ను, వార్డు సభ్యులను మర్యాదపూర్వకంగా కలిశారు.గ్రామ అభివృద్ధిలో పాలకవర్గం చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షిస్తూ, సర్పంచ్ మైసయ్యను మరియు సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం పరిసర గ్రామాల ప్రజాప్రతినిధుల సమక్షంలో అత్యంత కోలాహలంగా జరిగింది.

**పాల్గొన్న ముఖ్య నాయకులు:**

ఈ కార్యక్రమంలో కురుమ సాయిబాబాతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు:
–సోమర్యాగల్ తండా సర్పంచ్– శివాపూర్ సర్పంచ్– లక్ష్మాపూర్ సర్పంచ్–కళ్యాణి సర్పంచ్ – సతేల్లి సర్పంచ్ వీరితో పాటు వివిధ గ్రామాల ఉప సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా నేతలు కోరారు.



# శ్రీ భీమేశ్వర స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న వేములవాడ ఏఎస్పి కే. రుత్విక్ సాయి

- లడ్డు ప్రసాదం అందజేసిన ఈఓ రమాదేవి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో ని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని వేములవాడ ఏఎస్పి రుత్విక్ సాయి (ఐపీఎస్) కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు అనంతరం ఆలయ ఈవో రమాదేవి వారికి శేష వస్త్రం అలంకరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు వారి వెంట ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ సీనియర్ అసిస్టెంట్ శివ సాయి ఆలయ ఉద్యోగులు ఉన్నారు.



# బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో రాజన్న జిల్లా బీసీ సర్పంచులకు ఘన సన్మానం

- బీసీల హక్కుల సాధనకు సర్పంచులు రాజకీయాలకు అతీతంగా బీసీ ఉద్యమాన్ని నడిపించాలి
- బీసీ రిజర్వేషన్ల సాధనకై ప్రాణాలర్పించిన బీసీ బిడ్డ సాయి ఈశ్వర చారికి సమావేశం ఘనంగా నివాళులు
- కొండ దేవయ్య పటేల్
-రాష్ట్ర గౌరవ అధ్యక్షులు
- బీసీ సాధికారిత సంఘం
- పొలాస నరేందర్ అధ్యక్షులు
- బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి
-కరీంనగర్ ఉత్తర తెలంగాణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్లా జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఈ రోజు మున్నూరు కాపు సంఘ భవనంలో బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో పొలాస నరేందర్ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం రాజన్న సిరిసిల్లా జిల్లా అధ్యక్షతన సర్పంచులను ఘనంగా కొండ దేవయ్య పటేల్ రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు,మాజీ ఎంపిపి రంగు వెంకటేష్ గౌడ్, బోప్ప దేవయ్య,కూరగాయల కొము రయ్య,మారం కుమార్ లు ఘనంగా సన్మానించారు.సన్మాన కార్యక్రమం కంటే ముందుగా ఇటీవల బీసీ రిజర్వేషన్ల జాప్యాన్ని నిరసిస్తూ,బీసీ రిజర్వేషన్లు అమలు కావాలోనన్న బెంగతో నిరాశ,నిస్పృహతో పెట్రోల్ పోసుకొని అగ్నికి ఆహుతి అయిన విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ, బీసీ బిడ్డ సాయి ఈశ్వర చారికి సమావేశం మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. కొండ దేవయ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం మాట్లా డుతూ, రాజన్న సిరిసిల్లా జిల్లాలో మొత్తం 260 సర్పంచులకు గాను 120 మంది బీసీ సర్పంచులు గెలువడం అందులో బీసీలకు 56 స్థానాలు రిజర్వ్ చేస్తే,జనరల్ స్థానాల్లో 64 మంది సర్పంచులు గెలుపొందడం బీసీల్లో వచ్చిన ఐక్యత,రాజకీయ చైతన్య మేనని, రాష్ట్రంలో 12,733 సర్పంచ్ స్థానాలకు గాను 2,275 బీసీలకు రిజర్వ్ చేయగా,జనరల్ స్థానాల్లో 2,738 స్థానాలను గెలుచుకుని,మొత్తం 5,013 స్థానాల్లో విజయం సాధించడం రాష్ట్ర బీసీ వర్గాలకే గర్వకారణమని అన్నారు.పొలాస నరేందర్ అధ్యక్షులు జిల్లా బీసీ సాధికారిత సంఘం మాట్లాడుతూ బీసీ సాధికారిత సంఘం బలోపేతంకై బీసీల ఐక్యతకై బీసీలు సంఘటితంగా ఉండి బీసీల జనాభా దామాషా ప్రకారం బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, విద్య,ఉద్యోగ,ఉపాధి పరంగా పలు రిజర్వేషన్లలో,ప్రమోషన్లలో హక్కుల సాధనకై పోరాటాలు చేయుటకు గాను, గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ కమిటీలను వేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టు చున్నామని,సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి పలువురికి సభ్యత్వాన్ని అందించడం జరిగిందని నరేందర్ అన్నారు.బొప్ప దేవయ్య పటేల్ అధ్యక్షులు జిల్లా మున్నూరు కాపు సంఘం,బీసీ సంఘం జిల్లా నేత,మారం కుమార్ బీసీ సంఘం జిల్లా నేత పలువురు బీసీలు ఐక్యంగా ఉండాలని ఐక్యమాత్యమే మహాబలమని,బీసీల పోరాటం ఎవరికి వ్యతిరేకం కాదని,బీసీ సమస్యల పరిష్కారం కొరకు చేస్తున్న పోరాటం అన్నారు సన్మాన కార్యక్రమంలో జిల్లా సర్పంచ్ లు చందుర్తి మండలం అనంతపల్లి సర్పంచ్ చిలుక బాబు వేములవాడ అర్బన్ చంద్రగిరి సర్పంచ్ ముత్త సంజన మహేష్ జిల్లా బీసీ సాధికారిత సంఘం నేతలు తీగల శేఖర్ గౌడ్, గుజ్జె శివరాం, కందుకూరి రామా గౌడ్,కొండ కనుకయ్య,లింగం పెల్లి దేవయ్య, చింతలకోటీ రామస్వామి గౌడ్, ఇల్లందుల వెంకటేష్,మైలారం రాము,బుర్ర దశ గౌడ్,పినిశెట్టి శేఖర్,ముద్రకోలా వెంకన్న,ఉయ్యాల భూమయ్య గౌడ్, ముద్రకొల హీలపతి,కుంభం రవీందర్, జవ్వాజి అంజయ్య తూమ్ రాజు కోరుధాల తిరుపతి,బుర్ర లక్మిరాజం తదితరులు పాల్గొన్నారు.



# “సమాజ సేవ మహోన్నతమైనది

- శీతాకాలపు ప్రత్యేక శిబిరాన్ని సందర్శించిన“
- తెలంగాణరాష్ట్ర పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు వై గోపిరెడ్డి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**

**డిసెంబర్ 28**

మునగాల:కె.ఆర్.ఆర్.ప్రభుత్వ జూనియర్ కళాశాల కోదాడలోని ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో మునగాల మండల పరిధిలోని నరసింహాపురం గ్రామంలో శీతాకాలపు ప్రత్యేక శిబిరం ఆదివారం కూడా కొనసాగింది. ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈకార్యక్రమంలో. ఆదివారం శిబిరాన్ని తెలంగాణ రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు, కె.ఆర్.ఆర్. కళాశాల పూర్వ విద్యార్థి వై. గోపిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన విద్యార్థుల సమావేశానికి గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ అధ్యక్షత వహించగా... గోపిరెడ్డి మాట్లాడుతూ, సమాజ సేవ ఉన్నతమైనదని, సేవ ద్వారా ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవచ్చునని, చదువుతూ పట్టణాల నుండి గ్రామాలకు విద్యార్థులు తరలివచ్చి జాతీయ సేవా పథకం ద్వారా శ్రమదానం, సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ ప్రత్యేక శిబిరంతో విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని, మానవీయ విలువలను, స్నేహ సంబంధాలను, విజ్ఞానాన్ని పెంచుకోవచ్చునని ఆయన అన్నారు. మరో అతిథి సూర్యాపేట జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్ మాట్లాడుతూ, చేయి చేయి కలిపి గ్రామాలను పరిశుభ్రంగా చేస్తున్న విద్యార్థులు అభినందనీయులు అన్నారు. ఈరోజు గ్రామంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ అధికారిక విద్య, సాధారణ ఉపాధిలో లేని యువత“ ఇంటింటి సర్వే నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులు,మాజీ సబ్ ఇన్స్పెక్టర్ గాలి శ్రీనివాస్,గ్రామఉపసర్పంచ్ రెడ్డెబోయిన ప్రశాంత్, వార్డుసభ్యులు అజీజ్ మియా, అశ్విని,నరేష్, కామేశ్వరి, కళ్యాణి, బిక్షం, గ్రామ పెద్దలు. లక్ష్మీనారాయణ,లక్ష్మయ్య, శ్రీను, వెంకన్న,వినోద్, అంజయ్య, నాగరాజు, లింగయ్య,కనకయ్య, వెంకయ్య, హరీష్, మనోజ్. మహేష్,బాబు,యాదగిరి, ఎన్.ఎస్.ఎస్. సేవకులు, గ్రామ యువకులు, పెద్దలు, గ్రామపంచాయతీ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.




# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- జెండా ఆవిష్కరణ చేసిన మండల అధ్యక్షులు ఇంద్రసేన రెడ్డి

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎల్కతుర్తి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంద్రసేన రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి, పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమం నుంచి నేటి ఆధునిక భారత నిర్మాణం వరకు కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు విద్య, వైద్యం, పేదల సంక్షేమం, సామాజిక న్యాయం వంటి రంగాల్లో కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన విధానాలు దేశాభివృద్ధికి బలమైన పునాదిగా నిలిచాయని అన్నారు స్వాతంత్ర్యం అనంతరం దేశవ్యాప్తంగా ఐఐటీలు, ఎయిమ్స్ వంటి ఉన్నత విద్యా, వైద్య సంస్థల ఏర్పాటు ద్వారా లక్షలాది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ దూరదృష్టి స్పష్టంగా కనిపిస్తుందని తెలిపారు అలాగే తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు రైతులకు మేలు చేసే విధానాలు, పేదలకు ఇళ్ల పథకాలు, మహిళలకు ఆర్థిక భద్రత కల్పించే కార్యక్రమాలు, విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాలు వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని వివరించారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నిలబెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందన్నారు ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం అనే సిద్ధాంతాలతో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలిచిందని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుఖినే సంతాజీ, మాజీ సింగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వరరావు, బావుపేట సర్పంచ్ బత్తిని రవీందర్, దండపల్లి సర్పంచ్ గొలి పెల్లి సంపత్, మాజీ సర్పంచ్ గోడిశాల యాదగిరి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ బక్కి, బావుపేట గ్రామ అధ్యక్షులు లింగమూర్తి, మార్కెట్ డైరెక్టర్ బాబురావు, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబాల కుమారస్వామి, పాక రమేష్, డాక్టర్ రమేష్ బాబు, రంజిత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ మండ సుమన్ గౌడ్ బీమ్ రాజ్, నితిన్, ప్రదీప్, యాదగిరి రాజు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సామాజిక మార్పు దిశగా యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ క్యాలెండర్ ఆవిష్కరణ

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

సామాజిక సంక్షేమం సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా నిరంతర ప్రజాసేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ సమాజంలో కీలక పాత్ర పోషిస్తూ తన అంకితభావాన్ని మరోసారి చాటింది.ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా 2026 సంవత్సర క్యాలెండర్ ను శేరిలింగంపల్లి శాసన సభ్యులు, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అధికారికంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రస్ట్ నిరంతరం నిర్వహిస్తున్న ప్రజా సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ, పల్లె నుంచి పట్టణ స్థాయి వరకు సామాజిక సేవలో ఆదర్శంగా నిలుస్తోందని అభినందించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన యలమంచి ఉదయ్ కిరణ్ ట్రస్ట్ చేపడుతున్న విస్తృత సేవా కార్యక్రమాలను వివరించారు. ముఖ్యంగా మియాపూర్ డివిజన్ పరిధిలో చలివేంద్రాల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, జియోమెట్రీ బాక్సుల పంపిణీ, వృద్ధాశ్రమాల్లో ఫలాల పంపిణీ, అనాథాశ్రమాల్లో అన్నదానం, ఉచిత వైద్య శిబిరాలు (మెగా మెడికల్ క్యాంపులు) ద్వారా ఉచిత వైద్య పరీక్షలు, మందులు, డయాగ్నస్టిక్ సేవలు, ఉచిత కంటి పరీక్ష శిబిరాలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు మందుల పంపిణీ వంటి కార్యక్రమాలను వివరించారు.అలాగే వికలాంగ పిల్లలకు సహాయ కార్యక్రమాలు, వికలాంగులకు ఆహారం మరియు పుస్తకాల పంపిణీ, పేద కుటుంబాలకు బెడ్‌షీట్ల పంపిణీ, విద్యార్థులకు ఆర్థిక సహాయం, యువత క్రీడలకు ప్రోత్సాహం ఇచ్చేలా అవార్డులు, క్రీడా సామగ్రి పంపిణీ, మహిళా దినోత్సవ వేడుకలు, సామాజిక అవగాహన కోసం క్యాలెండర్ పంపిణీ, జిహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులు మరియు ఫ్రంట్‌లైన్ సిబ్బందికి ఆహార పంపిణీ, వేసవి కాల ఉపశమన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజానికి అందిస్తున్న విశిష్ట సేవలకు గాను యలమంచి ఉదయ్ కిరణ్ గారికి సేవా రత్న నేషనల్ అవార్డు, సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్, ప్రెస్ వింగ్స్ క్లబ్ అందించిన బెస్ట్ అచీవ్‌మెంట్ అవార్డు, డా. ఏ.పీ.జే. అబ్దుల్ కలాం జాతీయ సేవా రత్న పురస్కారం వంటి అనేక ప్రతిష్టాత్మక అవార్డులు లభించాయని ఈ సందర్భంగా



తెలిపారు.సామాజిక సేవతో పాటు పార్టీ కార్యక్రమాల్లో కూడా ట్రస్ట్ సభ్యులు చురుకుగా పాల్గొంటున్నందుకు నాయ కులు ప్రశంసలు వ్యక్తం చేస్తూ, సంస్థాగత నాయకత్వం మరియు సామాజిక బాధ్యతలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్న యలమంచి ఉదయ్ కిరణ్‌ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉదయ్, కే.వి. రావు, జాన్హవి, రాహుల్, సీతారాం, కృష్ణ, రమేష్, వంశీ, ప్రవీణ్, రత్నచారి, వినోద్, వినయ్, సాయి నిఖిల్, రాజేష్, శివ, ఢిల్లీ సాయి, సంజయ్, నందు, అంజి (టి.ఎన్. నగర్), వివేక్, గుండప్ప, గోపీ, ప్రసాద్, రాజు, రాంచందర్, గురువు, దేవేందర్, నాని, దినేష్ గౌడ్, కార్తిక్, కేశవ రావు, మూర్తి , శ్రీకాంత్, సరార్, నరేష్, స్వామి, అనిల్, భాస్కర్, నాయుడు, సత్య, పండు, విశాల్, సాయి, వాసు, శంకర్, సుబ్బారాయుడు, గోపీనాథ్, సుబ్బారెడ్డి, రత్నాకర్, వెంకటేశ్వర రావు, వీరభద్ర రావు, వెంకట్ నాయుడు, నవీన్, బాల మురళి, శ్రీనివాస్, చిరంజీవి, సతీష్, సుబ్బు, ధర్మ, శ్రీకాంత్ రెడ్డి, ప్రణీత్, శ్రీకాంత్ కొమ్మినేని, రవి, హనుమంత్, గీత, రామ, కోటేశ్వరరావు, శివాజీ, బుచ్చిబాబు, వంశీ కృష్ణ, సర్దార్, హరి, అరవింద్, విజయ్ మియాపూర్ డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# చేవెళ్ళ నియోజక వర్గం లోకాంగ్రెస్ పార్టీ ఎన్నికైన సర్పంచులకు సన్మాన కార్యక్రమం విజయవంతం

## - చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ భీమ్ భరత్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

శంషాబాద్ లోని కే ఎల్ సి సి కన్వెన్షన్ హాల్ నందు రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షుల దారా సింగ్ గార్ల ఆధ్వర్యంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐటి శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు , శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి , జిల్లా ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి , వీర్లపల్లి శంకర్ , కసిరెడ్డి నారాయణ రెడ్డి , ప్రకాష్ గౌడ్ , మనోహర్ రెడ్డి , రామ్మోహన్ రెడ్డి , వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు శ్రీ బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ , మల్ రెడ్డి రాంరెడ్డి , పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ సత్యనారాయణ రెడ్డి , చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ బొంతు రామ్మోహన్ , కాంటెస్టెడ్ ఎమ్మెల్యేలు కిచ్చన్న గారి లక్ష్మా రెడ్డి , , రాష్ట్ర స్పోక్స్ పర్సన్ గౌరీ సతీష్ కుమార్ , ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జల్పల్లి నరేందర్ , రాజు , ఐఎన్టియుసి బందు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజిరెడ్డి , వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్లు, ఎ‘ / బి‘ బ్లాక్ ల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మన చేవెళ్ళ నియోజక వర్గంలో నీ కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లను భీమ్ భరత్ ఆధ్వర్యంలో సత్కరించిన మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం లక్ష్యంగా పనిచేయాలని, ప్రజలు అప్పగించిన బాధ్యతను నిజాయితీగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. గ్రామ స్వయంప్రతిపత్తికి పెద్దపీట వేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలను బలోపేతం చేస్తోందని, గ్రామ స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో



సర్పంచ్‌లు కీలక పాత్ర పోషించాలని ఆయన అన్నారు. ప్రజలతో మమేకమై గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని కోరుకుంటున్నానని వారు తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమం స్థానిక ప్రజాప్రతినిధులలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని, గ్రామాభివృద్ధి దిశగా అందరూ కలిసి ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా నాయకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు..

# కురుమ సంఘం అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తా

**- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి**

**- కోలన్ హనుమంత్ రెడ్డి గారిని కలిసిన కుత్బుల్లాపూర్ కురుమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు.**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి ని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ లోని తన కార్యాలయంలో “కుత్బుల్లాపూర్ కురుమ సంఘం“ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘం నూతన అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, సభ్యులను కొలన్ హనుమంత్ రెడ్డి గారు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొలన్ హనుమంత్ రెడ్డి సంఘం అభివృద్ధి మరియు సంఘానికి సంబంధించిన సమస్యలు, యువతకు ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. కురుమ సంఘం అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని కొలన్ హనుమంత్ రెడ్డి గారు హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కురుమ సంఘం ఇంచార్జ్ బట్ట పాలకృష్ణ కురుమ, చైర్మన్ బట్ట నరసింహ కురుమ, వైస్ చైర్మన్ జి.బాలరాజ్ కురుమ, అధ్యక్షులు నార్లకంటి బాలయ్య కురుమ, వర్కింగ్ ప్రెసిడెంట్



సాయి కురుమ, వైస్ ప్రెసిడెంట్ వై యాదగిరి కురుమ, పి మహేందర్4 కురుమ, కె.అంజయ్య కురుమ, నార్లకంటి పెంటయ్య కురుమ, నార్లకంటి దుర్గయ్య కురుమ, సర్వోజీ సత్తయ్య, ఉల్పి సత్తయ్య కురుమ, ఉల్పి వెంకటేష్ కురుమ, నార్లకంటి రమేష్ కురుమ,నార్లకంటి కుమార్ కురుమ, ఏ.కె. శ్రీశైలం కురుమ, నరేష్ కురుమ మరియు సభ్యులు, కులస్తులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో నూతనంగా గెలిచిన ప్రజాప్రతినిధులకు శ్రీ పెద్దమ్మతల్లి ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

**-ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము అధ్యక్షతన**

**-ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం గ్రామంలోని శ్రీ కన్వెన్షన్ హాల్ లో శ్రీ పెద్దమ్మ తల్లి ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన ముదిరాజ్ ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు మరియు వార్డు సభ్యులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులకు తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలందించాలని ఆయన సూచించారు. ముదిరాజ్ సామాజిక వర్గ ప్రతినిధులు ఐక్యమత్యంతో ముందుకు









సాగడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# జావేద్ హబీబ్ సెలూన్ బ్రైడల్ స్టూడియోని ప్రారంభించిన కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని గాజులరామారం లో లి జావేద్ హబీబ్ సెలూన్ బ్రైడల్ స్టూడియోని ప్రారంభించిన లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ఈ సందర్భంగా స్టూడియో నిర్వాహకులు శ్రీశైలం గౌడ్ గారిని శాలువాతో సత్కరించారు. అనంతరం శ్రీశైలం గౌడ్ స్టూడియో నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కుంభం వెంకటరెడ్డి , జ్యోతి రెడ్డి మరియు స్థానిక నాయకులు ఇంద్రసేనారెడ్డి , ఆంజనేయులు ప్రసాద్ , ప్రవీణ్ , మోటో శ్రీనివాస్ యాదవ్ , రమేష్ మంజూల్కర్ ,, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మార్షల్ ఆర్ట్స్ రంగంలో సంతోష్ కుమార్ కు నంది అవార్డు

**హైదరాబాద్ నీలగిరి వార్త**

హైదరాబాద్ ఆదివారం రోజు జరిగినమార్షల్ ఆర్ట్స్ అవార్డింగ్ కార్యక్రమంలో కరాటే , మార్షల్ ఆర్ట్స్ కోచ్ వడ్ల సంతోష్ కుమార్ ప్రతిష్టాత్మక నంది అవార్డును అందుకున్నారు.మార్షల్ ఆర్ట్స్ రంగంలో ఆయన చేసిన నిరంతర సేవలు, శిక్షణలో చూపిన నిబద్ధతకు గుర్తింపుగా ఈ అవార్డు అందజేశారు.చిన్నారులు, యువతకు కరాటే, కుంగ్‌ఫూ శిక్షణ అందిస్తూ శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసం, స్వీయ రక్షణపై అవగాహన కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ, “ఈ అవార్డు నాకు మరింత ప్రోత్సాహం. భవిష్యత్తులో కొంత మంది పిల్లలను మార్షల్ ఆర్ట్స్ శిక్షణ వైపు ప్రోత్సహిస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సినిమా హీరోయిన్, క్రీడా ప్రముఖులు, కోచ్‌లు, విద్యార్థులు ఆయనను శాలువాలతో సత్కరించి, పూల బొకేలను అందించి శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు.



# పిల్లి రామరాజు యాదవ్ పై దాడిని తీవ్రంగా ఖండించిన బేరి రామచంద్ర యాదవ్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

బిజెపి నుంచి నాగం వర్షిత్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని లేనిపక్షంలో బిజెపి రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడిస్తామని బేరి రామచందర్ యాదవ్ హెచ్చరించారు.ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులతో కలసి నల్గొండలో బీసీలపై జరుగుతున్న దాడులను శ్రావణ్ యాదవ్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ నల్గొండలో జరిగిన బీసీ నాయకుల మీద దాడిని పిల్లి రామరాజు యాదవ్ పై జరిగిన సంఘటనను ఖండిస్తూ నాగం వర్షిత్ రెడ్డిని సస్పెండ్ చేసి అరెస్టు చేయాలని భవిష్యత్తులో బీసీలపై దాడులు జరిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని తెలిపారు. నల్గొండలో యాదవులపై ఎల్లమ్మగూడెం. సోమరిగుడం.సూర్యాపేట వంటి ప్రాంతాలలో నిత్యం దాడులు జరుగుతున్నాయని ఈ దాడులను బీసీ సంఘాలు ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిరంజన్ యాదవ్, సందీప్ యాదవ్, లెనిన్ యాదవ్ ,శశాంక్ యాదవ్ ,క్రాంతి కుమార్, సంతోష్ కుమార్, సంపత్ కుమార్ యాదవ్ సంఘాల నాయకులు. బీసీ సంఘాల నాయకులు పాల్గొని తీవ్రంగా ఖండించారు.



# ఎక్ మామిడి గ్రామంలో జే కే ఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**- చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కోరికమేరకు**

**నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

నవాబుపేట్ మండలంలో ఏక్ మామిడి గ్రామంలో జే కే యం ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో “ఉచిత వైద్య శిబిరాన్ని“ మన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆయన పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని జే కే ఎంఆర్ ఫౌండేషన్ ద్వారా పార్లమెంట్ పరిధిలో ప్రతి గ్రామంలో ఇలా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు కావున ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకుని ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలన్నదే మన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కోరిక.... ఈ యొక్క ఉచిత వైద్య శిబిరంలో డా. సంజన,డా.మౌనిక డా.రిత్విక్ రెడ్డిడా.ఆదిత్య గార్లు ఏక్ మామిడి గ్రామంలోని 390 మంది గ్రామస్థులకు వైద్యపరీక్షలు చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి

## - ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు.



# మౌలిక వసతుల కల్పన కృషి చేస్తా

## - బిఆర్ఎస్ ఎల్వీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బహదురుపల్లి వార్డ్ నెంబర్ 14 లోని జివిఆర్ విల్లాస్ లో సంక్షేమ సంఘం వారు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జివిఆర్ విలాస్ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన సంఘం నాయకులు, ముఖ్యంగా మంచినీటి సరఫరా, సిసి రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థతో పాటు ఇతర మౌలిక వసతులు కల్పించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ జివిఆర్ విల్లాస్ ప్రాంతంలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి, వీలైనంత త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఫిషరీస్ కోరేటివ్ చైర్మన్ మన్నే రాజు, కార్పొరేటర్ సురేష్ రెడ్డి, దుండిగల్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ తుడుము పద్మా రావు, మేడ్చల్ జిల్లా మాజీ గ్రంధాలయ ఛైర్మన్ నాగరాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ మైసిగారి వెంకటేష్,శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, 130 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, పోలె శ్రీకాంత్,సీనియర్ నాయకులు వారాల వినోద్, శ్యామ్ నాయికోటి, సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# మన్ కీ బాత్ కార్యక్రమం లో పాల్గొన్న బీజేపీ నాయకులు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

మన్ కీ బాత్ కార్యక్రమం కంట్రోల్మెంట్ లోని రాజరాజేశ్వరి గార్డెన్స్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ మరియు జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి గారు మరియు మహంకాళి జిల్లా ఇన్చార్జ్ నందనం దివాకర్ వీరితోపాటు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారం డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత జిల్లా కౌన్సిల్ నెంబర్ పత్తి సతీష్ కుమార్ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల శ్రీనివాస్ రెడ్డి పాల్గొనడం జరిగింది.



# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి:- చేవెళ్ల ఎమ్మెల్యే "కాలే యాదయ్య

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

నవాబుపేట్ మండలంనవాబ్ పేట్ మండలం ఎక్ మామిడి గ్రామంలో సర్పంచ్ చిట్టెపు నర్మదా మల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన "ఉచిత వైద్య శిబిరాన్ని" ప్రారంభించిన చేవెళ్ల శాసనసభ్యులు "కాలే యాదయ్య" . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలకు అవసరమైన వైద్య సేవలను అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, వైద్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# తాండూరులో ఎరులై పారుతున్న మద్యం, గంజాయి డ్రగ్స్

**- ఎక్సైజ్, పోలీస్ అధికారుల పూర్తి వైఫల్యం**

**-తీవ్రంగా ఖండించిన సిఐటియు ప్రజాసంఘాలు**

**తాండూరు,డిసెంబర్28 నీలగిరివార్త:**

తాండూరులో మద్యం, గంజాయి డ్రగ్స్ ఎరులై పారుతుందని, ఎక్సైజ్, పోలీస్ అధికారులు పూర్తి వైఫల్యం మారారని సిఐటియు ప్రజాసంఘాలుతీవ్రంగా ఖండించారు. ఆదివారం తాండూరు పట్టణంలో సిఐటియు ఎమ్మార్పీఎస్, ఎం హెచ్ పి ఎస్ ఎస్, సి ఎస్ సి ,బి సి మైనార్టీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ ,జిల్లా కోశాధికారి బుస్సా చంద్రయ్య ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కే చంద్రయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మద్యం, గంజాయి డ్రగ్స్ ని అరికట్టడంలో పూర్తిగా వైఫల్యం చెందిన ప్రభుత్వాలు యువతను పెడదారి పట్టిస్తూ అనేక కుటుంబాలను యువత భవిష్యత్తును సర్వే నాశనం చేస్తున్న పట్టించు కోకపోవడం చాలా దుర్మార్గం అని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. తాండూరు లో మద్యం గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలకు అలవాటైనటువంటి యువత గొడవలు హత్యలు దాడులు దౌర్జన్యాలకు పాల్పడుతూ సాయిపూరు అనూష ఘటన మరువక ముందే రాజీవ్ కాలనీలో యు వత మద్యానికి బానిసై యువత గొడవలు పాల్పడుతూ గొడవ నివారించడానికి అడ్డుకున్న నూర్ మహమ్మద్ అనే వ్యక్తిని చంపడం ఇలాంటి దారుణాలు జరగడానికి ప్రధాన కారణం మద్యం గంజాయి డ్రగ్స్ తాండూరు పట్టణంలో ఏరులై పారుతున్న పల్లెలకు చేరిన ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం చాలా దుర్మార్గమని దీని తీవ్రంగా ఖండిస్తూ ఇలాంటి దాడులకు పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తాండూరు పట్టణంలో యువత వారి భవిష్యత్తును నాశనం చేసుకొని డ్రగ్సు మద్యం గంజాయి కి బానిసై పెడదారి పడుతూ భవిష్యత్తులను నాశనం చేసుకోవడానికి ప్రధాన కారణం డ్రగ్సు మద్యం గంజాయి డ్రగ్స్ పై ఉక్కు పాదం



మోపుతామంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటిన ఆచరణలో చేతలు గడప దాటడం లేదన్నారు. ఎంతో మంది ప్రజలు విద్యార్థులు మద్యానికి బానిసై జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారు అనేక మంది కుటుంబాలలో మద్యానికి బానిసైన అటువంటి వ్యక్తుల వల్ల పేద కుటుంబాలన్నీ మహిళలపై భారం పెరుగుతుంది దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలు, హత్యలు ప్రాణాలు కోల్పోవడం గొడవలు జరగడం ఇలాంటి మద్యం గంజాయి డ్రగ్స్ బెల్ట్ షాపులు వల్ల జరుగుతుంది అని అధిక రేట్లకు మధ్యాన్ని విక్రయిస్తూ పేదల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వాలు ఎక్సైజ్ అధికారులు పోలీస్ అధికారులు కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వాటి పైన ఉక్కు పాదం మోపి అరికట్టాలని ప్రజా సంఘాల డిమాండ్ చేశారు. లేకపోతే మహిళలు యువత నిరుద్యోగులు అందరినీ సమీకరించి పెద్ద ఎత్తున మద్యపానానికి వ్యతిరేకంగా డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడుతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాండూర్ నియోజకవర్గ ఎమ్ హెచ్ పి ఎస్ ఇన్చార్జి సాదిక్ నాయకులు తాండూరు పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బలరాం కార్యదర్శి రవికుమార్ అంబేద్కర్ పూలే సంఘం అధ్యక్షులు రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమేశాల్లో ప్రభుత్వ మోసపూరిత వైఖరిని ఎండగడతాం

## - బిఆర్ఎస్ ఎల్వీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

రేపటి నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ శీతాకాల సమావేశాలలో గత రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసిన తీరును అసెంబ్లీ వేదికగా ప్రజలకు తెలియజేస్తూనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలపై నిలదీస్తామని బిఆర్ఎస్ ఎల్వీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఈ సందర్భంగా కొంపల్లి లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అడుగడుగునా వివక్షతకు గురైవలసలకు కేంద్రంగా మారిన పాలమూరును సస్యశ్యామలం చేయాలనే ఆలోచనతో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ గారు చేపట్టిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ 90 శాతం పనులు గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలోనే పూర్తిచేసినా మిగిలి ఉన్న 10% పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయడంలో విఫలమైందని, గత రెండేళ్లలో తట్టెడు మట్టి తీసిన పాపాన పోలేదని, ఒక్క పని కూడా చేయలేదన్నారు. రేపటినుండి జరిగే అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో వంద రోజుల్లో అమలుచేస్తామన్న ఆరు గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీల అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని అన్నారు. అదేవిధంగా గురుకుల పాఠశాలలో విద్యార్థుల చావులు, ఆటో డ్రైవర్లు, రైతుల ఆత్మహత్యలపై కచ్చితంగా నిలదీస్తామన్నారు. రైతుబంధు పేరును రైతు భరోసాగా మారుస్తూ పదివేలకు బదులుగా 15 వేల రూపాయల రైతుబంధును ఇస్తామని చెప్పి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది. రైతు భరోసాను రెండు పర్యాయాలు ఎగ్గొట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. వరి ధాన్యంతో పాటు అన్ని పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి పెద్ద ఎత్తున ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ బోనస్ ను ఎగ్గొట్టింది. రైతులకు బోనస్ ఏమోగానీ, బోగస్ మాటలతో గత రెండేళ్లుగా కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగిస్తుందని, పదిమంది ఎమ్మెల్యేల ఫిరాయింపుల అంశంపై స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని సభ ద్వారానే ప్రశ్నిస్తామని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ల పేరుతో బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై అసెంబ్లీ వేదికగానే ప్రశ్నిస్తామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన సర్పంచులకు నిధులివ్వమని రాజరిక వ్యవస్థలో ఉన్నట్టు కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు అహంకారంగా మాట్లాడటంపై కచ్చితంగా ప్రభుత్వాన్ని నిలదీస్తాం అని జిహెచ్ఎంసిలో 22 మున్సిపాలిటీలను విలీనం చేస్తూ అశాస్త్రీయంగా ప్రభుత్వం చేసిన విఫలయత్నాన్ని అసెంబ్లీ వేదికగా చర్చించాలన్నారు. ఊకదంపుడు ప్రసంగాలు కాదు ఖచ్చితమైన సమాధానాలు కావాలి. ప్రతిపక్ష పార్టీల మైకులను కట్ చేయకుండా ప్రజా సమస్యలపై స్పష్టమైన చర్చ జరిగినప్పుడే ప్రభుత్వ పనితీరు ప్రజలకు తెలుస్తుం దన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు పై ప్రభుత్వాన్ని అసెంబ్లీ వేదికగా ఎండగట్టబోతా ఉన్నాం. తూతూ మంత్రంగా రెండు, మూడు రోజులు కాదు ప్రతి అంశంపై కులంకుశంగా చర్చించాలన్నారు.




# దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ

**- తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ**

**- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కొలన్ హన్మంత్ రెడ్డి**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొ న్నారు. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా నేడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 279 డివిజన్ రోడమేస్త్రి నగర్ శ్రీరాం నగర్ బస్టాప్ లో శ్రేణులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ. ప్రపంచంలోనే అత్యంత పురాతన పార్టీ కాంగ్రెస్ అని, అనేక మంది మహనీయుల సంకల్పంతో ఏర్పడిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో, దేశ నిర్మాణంలో పార్టీ పాత్ర ఎనలేనిదని అన్నారు. జాతీయ ఉపాధి హామీ చట్టం పథకం నుంచి మహాత్మా గాంధీ గారి పేరును తొలగించాలి అని కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతున్నా రన్నారు. అధికారం ఉంది కదా అని కేంద్ర ప్రభుత్వం దుర్మార్గమైన నిర్ణయం తీసుకుందని,ప్రతి భారతీయుని గౌరవం దెబ్బ తీసేలా తీసుకున్న నిర్ణయాన్ని కేంద్రం వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. అట్టడుగు పేద ప్రజలు కరువు కాటకాల్లో ఉన్నపుడు కాంగ్రెస్ తీసుకున్న గొప్ప పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం కంకణం కట్టుకుంది. నేషనల్ హెరాల్డ్ కేసులో కేంద్ర ప్రభుత్వం సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై అక్రమంగా కేసులు బనాయిస్తోందన్నారు. ప్రజావ్యతిరేక విధానాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించ డానికి కేంద్రం కుట్రలకు పాల్పడుతుంది. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, సిద్దనోల్ల సంజీవరెడ్డి, పండరి రావు, ఎండి. లయక్, అరుణ్ ,అజయ్, గఫ్ఫార్, మహేష్, లక్ష్మీ, కామేష్, రహీమ్, అహ్మద్, విశాల్, రమేష్ , శశికళ, సరస్వతి, రాణి, రమేష్, రామచందర్, నరసింహా మరియు తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజల ఆపన్న హస్తం కాంగ్రెస్ పార్టీ

# 141వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

**- శేరిలింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎం.అనిల్ కుమార్ యాదవ్**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మసీద్ బండ చౌరస్తా లో కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జండా ఆవిష్కరణ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా "అనిల్ కుమార్ యాదవ్" పాల్గొని కాంగ్రెస్ పార్టీ జండా ఎగురవేసి, భారతరత్న డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ భారతదేశం భానిసత్వం తో అల్లాడుతున్న సమయంలో దేశ ప్రజలకు అభ్యుదయ కిరణం లా ఉదయించిన జెండా కాంగ్రెస్ జెండా స్వాతంత్రం కోసం సకల జనులను ఏకతాటిపైకి తెచ్చి భానిస సంకెళ్ళ నుండి విముక్తి కలిగించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ.వ్యాపారం ముసుగులో భారత దేశంలోకి ప్రవేశించి ప్రజల జీవితాలను అతలాకుతలం చేసిన చొరబాటు దారులకు వ్యతిరేకంగా తిరుగుబాటు ఎగురవేసి ప్రజలకి స్వాతంత్రపు స్వేచ్ఛ వాయువుల ను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ సొంతం. 60 ఏండ్ల పోరాటానికి ప్రతీక గా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసి, తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చడంలో తనదైన ముద్ర వేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ.రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తూ రేపటి తరానికి ఉచిత నాణ్యమైన సమానత్వంతో కూడిన విద్యను అందించేందుకు కృషి చేస్తూ దేశంలోనే ఆదర్శంగా రికార్డ్ స్థాయిలో పేదలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ.



140 ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీ పై నమ్మకంతో పార్టీ సిద్ధాంతాలను నమ్ముకుని ప్రజల కోసం పని చేస్తున్న ప్రతి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు, సానుభూతిపరులకు అండగా ఉంటానని. రానున్న ఎన్నికల్లో మన ప్రియతమ నాయకులు, భారత్ జోడో ప్రధమ యాత్రికుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో అక్కడ కేంద్రంలో ఇక్కడ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో రెండో సారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి, యువజన, మహిళ, ఐ ఎన్ టీ యూ సి, అసంఘటిత కార్మికులు, నాయకులు, టీపీసీసీ కార్యదర్శి సామెల్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు..

# అరుదైన ఆపరేషన్ చేసిన సంజీవని ఆసుపత్రి వైద్యులు

- కడుపులో నుండి రాయిని తొలగింపు
- కోలుకున్న గిరిజన మహిళ వైద్యులనుచేతులెత్తి మొక్కిన రోగి

**దేవరకొండ నీలగిరి వార్త**

అరుదుగా సంభవించే సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళకు నిష్ణాతులైన వైద్యులచే అరుదైన ఆపరేషన్ నిర్వహించి కడుపులో నుండి రాయిని తొలగించిన బాధితురాలికి మెరుగైన వైద్యం దేవరకొండలోని సంజీవని ఆసుపత్రిలో అందించి మహిళకు వైద్య సేవలు అందించారు. దేవరకొండ పట్టణంలోని సంజీవని ఆసుపత్రి లో డాక్టర్ కృష్ణ ,డాక్టర్ సుదర్శన్ ,డాక్టర్ జోహార్ లాల్, డాక్టర్ రమేష్ లతో కూడిన బృందం కొండమల్లేపల్లి మండలంలోని చింతకుంట్ల బుడ్డోని తండాకు చెందిన 65 ఏళ్ల మహిళకు కడుపులో ఉన్న రాయిని తొలగించి ఉపశమనం చేశారు. మహిళ ఆదివారం మూత్ర విసర్జన సమయంలో తీవ్రమైన మంటకు గురై ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించిందని డాక్టర్ కృష్ణ తెలిపారు. వైద్య పరీక్షలలో వైద్యులు పెద్ద మూత్రశాల రాయిని గుర్తించి ఏకకాలంలో దాదాపు గుడ్డు పరిమాణంలో ఉన్న రాయిని సాంకేతికమైనటువంటి పరికరాలతో ఆసుపత్రి బృందం చే శాస్త్ర చికిత్స నిర్వహించి పెద్దరాయిని తొలగించారు. ఈ సవాలతో కూడిన శాస్త్ర చికిత్స చేయడం మహిళకు ప్రమాదం తప్పింది. వైద్య బృందాన్ని బాధిత మహిళ చేతులు వ్యక్తి నమస్కరిస్తూ తనకు హైదరాబాదుకు వెళ్లాల్సిన అవసరం లేకుండా డాక్టర్ కృష్ణ




ఆధ్వర్యంలో చేయడం పట్ల కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ ఆపరేషన్కు సహకరించిన సిబ్బంది నాగ ,నందు, శివ లో పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ కు ప్రాధాన్యత ఇస్తాం

- స్వర్గీయ ఆర్ డిఆర్ చూపిన బాటలోనే యూత్ కాంగ్రెస్ కు అండగా ఉంటాం
- యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

స్థానిక సంస్థల ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ కు ప్రాధాన్యత ఇస్తామని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిపాటి నర్సయ్యలు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ అధ్యక్షతన యూత్ కాంగ్రెస్ జిల్లా ఎగ్జిక్యూటివ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ కు అధిక ప్రాధాన్యత ఇచ్చేవారని వారు చూపిన బాటలోనే మేము కూడా జిల్లాలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ గుండె కాయ లాంటిదని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడు తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు క్షేత్రస్థాయిలో తీసుకెళ్లేలా పనిచేయాలని అన్నారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ మాట్లాడుతూ జిల్లా కమిటీతో పాటు నియోజకవర్గ, మండల కమిటీలను సమన్వయం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచనల మేరకు శక్తి వంచన లేకుండా



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పనిచేస్తామన్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో సర్పంచులుగా, ఉప సర్పంచ్ లుగా, వార్డు సభ్యులుగా విజయం సాధించిన యూత్ కాంగ్రెస్ నాయకులను సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరైన యూత్ కాంగ్రెస్ జిల్లా ఇన్చార్జులు వేలిమినేటి సురేష్, రమ్య కృష్ణ, సునీల్ లతో కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొమ్ము జవహర్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రావ్య సుధీర్ రెడ్డి, కందుకూరి అంబేద్కర్, సోషల్ మీడియాలో ఇంచార్జ్ రామడుగు నవీన్ చారి, విజయ భాస్కర్, అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ అజీమ్, జవీద్, పట్టణ అధ్యక్షులు బొడ్డు సాయి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ వినయ్, పవన్, సుదీర్, మండల అధ్యక్షులు వాలీ, అల్లేష్, శివ, సృజన్, సమీర్, గణేష్, మహేందర్, టీ సాయి, నాగరాజు, చెంచల నిఖిల్ నాయుడు, లక్మణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వీనుల విందుగా గోదాదేవికి లక్ష కుంకుమార్చనకుంకుమార్చనలో పాల్గొన్న మహిళా భక్తులు

**నీలగిరి వార్త హుజూర్ నగర్**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని అతి పురాతనమైన శ్రీ వేణుగోపాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కోవెలలో ఆదివారం అత్యంత వైభవంగా వీనుల విందుగా శ్రీ గోదాదేవి కి లక్షకు కుంకుమార్చన ఘనంగా నిర్వహించారు. పరమ పవిత్రమైన ధనుర్మాస మార్గళిలో బ్రాహ్మీ ముహూర్త సమయంలో శ్రీ వేణుగోపాల స్వామివారికి,శ్రీ గోదాదేవికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్త మహిళా మణులచే కుంకుమను భాజా భజంత్రీలచే గ్రామంలో ఊరేగింపుగా తీసుకొని ఆలయానికి చేరుకున్నారు. అర్చకులు శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రం,శ్రీ గోదాదేవికి అష్టోత్తర శతనామావళి,రామానుజ అష్టోత్తర శతనామావళి,తిరుప్పావై సేవా కాలం అనంతరం ఉత్సవమూర్తులైన శ్రీ గోదాదేవి అమ్మవారిని కొటారు ప్రవేశం గావించారు అర్చకులు. కోవెల అర్చకులు, స్థానాచార్యులు శ్రీ గోదాదేవి లక్ష నామాలను పారాయణ చేస్తుండగా భక్త మహిళా మణులు కుంకుమార్చన గావించారు. అనంతరం శ్రీ వేణుగోపాల శ్రీ సీతారామ చంద్రస్వామి, గోదాదేవి అమ్మవార్లకు షోడశోప చేరాలచే ధూప, దీప, నైవేద్యం, మహానీరాజనం, మంత్రపుష్పం ఆలయ అర్చకులు చేయగా భక్తులు పరవశంతో పులకించారు.పిమ్మట తీర్థ ప్రసాదములు వినియోగం చేశారు. అనంతరం షడ్రసోపేతమైన అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేణుగోపాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డి,



పదవ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బాచి మంచి చంద్రశేఖర్,ఆలయ స్థానాచార్యులు ముడుంబ రామకృష్ణమాచార్యులు, శ్రీనివాసాచార్యులు, ముడుంబ జగ్గా చార్యులు, అర్చకులు నరగిరినాధుని రాఘవా చార్యులు, రంగభట్రాచార్యులు, భాస్కరా చార్యులు,మురళీకృష్ణమాచార్యులు,నరసింహ చార్యులు,ప్రసాదు,గుండా రమేష్,కోట సూర్యప్రకాశరావు, పొనుగుపాటి అశోక్, కంచర్ల అరవింద్ రెడ్డి, పులిచింతల సత్య నారాయణ రెడ్డి,బాచిమంచి వెంకటేశ్వర్లు (కొండయ్య) బాచిమంచి అనంతలక్ష్మి, దేవరం రవీందర్ రెడ్డి,దేవరం సురేష్ రెడ్డి,పశ్యా పిచ్చమ్మ, వెన్న పద్మ, భారతమ్మ, విశేష సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

# పుల్లెంలలో పాక హనుమంతు( ఆలియాస్ )గణేష్ అంత్యక్రియలు





- రాష్ట్రం నలుమూలల నుండి తరలివచ్చిన జన సందోహంహనుమంతు అంత్యక్రియలకు
- హాజరైన వివిధ పార్టీల నాయకులు చండూరు,

**నీలగిరి వార్త ప్రతినిధి, డిసెంబర్ 28:**

మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు పాక హనుమంతు అంత్యక్రియలు తన స్వగ్రామమైన నల్లగొండ జిల్లా, చండూరు మండల పరిధిలోని పుల్లెంల గ్రామంలో జరిగాయి. అంతావారి కుటుంబ సభ్యులు ఉదయం 10 గంటల వరకు పుల్లెంలకు చేరుకున్నారు. పాక హనుమంతు అంత్యక్రియలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. దండకారణ్య అటవీ ప్రాంతంలో మావోయిస్టు నెట్వర్క్ విస్తరణలో గణేష్ కీలక పాత్ర పోషించినట్లు తెలిసింది. గతంలో గణేష్ మృతి చెందినట్లు వార్తలు వచ్చినప్పటికీ, ఈసారి మృతదేహాన్ని కుటుంబ సభ్యులు గుర్తించడంతో పోలీసులు అధికారికంగా ధ్రువీకరించారు. గణేష్ పార్థివ దేహం స్వగ్రామానికి చేరుకోవడంతో పుల్లెంల గ్రామం చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు శోకసముద్రంలో మునిగిపోయారు. గ్రామస్తులు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ భావద్వేగానికి లోనయ్యారు. తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి ప్రజలు తండోపతండాలుగా గణేష్ మృతదేహాన్ని చూడటానికి పుల్లెంల గ్రామానికి వచ్చారు. చిన్ననాటి స్నేహితులు గణేష్ ని చూసి కన్నీటి పర్వతం అయ్యారు. గణేష్ తో 45 సంవత్సరాలుగా ఎలాంటి సంబంధాలు లేవని కుటుంబ సభ్యులు తెలిపారు. 1961 లో జన్మించిన పాక హనుమంతు విద్యార్థి దశలో వామపక్ష భావజాలానికి ఆకర్షితుడయ్యాడు. డిగ్రీ చదువుకున్న సమయంలో రాడికల్ విద్యార్థి సంఘాలతో సంబంధం ఏర్పడిన గణేశ సుమారు 45 సంవత్సరాల క్రితం మావోయిస్టు ఉద్యమంలో చేరారు. ఆ తర్వాత స్వగ్రామాన్ని విడిచి వెళ్లిన గణేష్, దశాబ్దాలపాటు కుటుంబ సభ్యులతో ఎలాంటి సంబంధాలు కొనసాగించలేదని అధికారులు తెలిపారు. కాలక్రమేనా జిల్లాస్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఎదిగిన అతడు సిపిఐ ( మావోయిస్టు) సెంట్రల్ కమిటీ సభ్యుడిగా కీలక బాధ్యతలు నిర్వర్తించాడు. పుల్లెంల గ్రామంలో శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీసులు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉన్నారు. గ్రామ పరిసరాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. దశాబ్దాలుగా మావోయిస్టు ఉద్యమంలో కీలకంగా ఉన్న నేత పాక హనుమంతు మృతి చెందడం మావోయిస్టు ఉద్యమానికి తీరని లోటు అని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ అంత్యక్రియకులకు హాజరైన వారిలో నకిరకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారి అయిలయ్య, కల్లుగీత కార్పోరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, తెలంగాణ ఉద్యమకారులు చెరుకు సుధాకర్, నల్లగొండ జిల్లా డిసిసి ప్రెసిడెంట్ పున్న కైలాష్ నేత, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, మునగాల నారాయణరావు, పౌర హక్కుల సంఘం సభ్యులు , పూర్వ విప్లవ విద్యార్థి వేదిక నాయకులు విజయరామరాజు, ప్రొఫెసర్ లక్ష్మణ్, నారాయణరావు, వివిధ పార్టీల నాయకులు నలపరాజు రామలింగయ్య, బొమ్మర గోని వెంకన్న, కోరిమి ఓంకారం, జెర్రిపోతుల ధనంజయ, నలపరాజు సతీష్,వివిధ ప్రజాసంఘాల నేతలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లి లో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**దేవరకొండ నీలగిరి వార్త**

కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం వారి అభ్యున్నతి కోసం పార్టీ అనేక సందర్భాలలో అండగా ఉండి వారి శ్రేయస్సు కోసం పోరాడుతూనే స్వాతంత్ర సమర సాధనలో కాంగ్రెస్ పార్టీ పాత్ర పోషించిందని కొండమల్లేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు వేమన్ రెడ్డి కొండమల్లేపల్లి మాజీ కోపరేటివ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి రమావత్ రవి అన్నారు. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ141 వ, ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం కొండమల్లేపల్లి సెంటర్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు సర్పంచులు ఉప సర్పంచులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సామాన్య కార్యకర్తలకు అందలమెక్కించిన పార్టీ అని తెలిపారు. పార్టీ శ్రేయస్సు కోసం పనిచేసిన వారిని కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందని మంత్రులను ముఖ్యమంత్రులను కులాల సమీకరణ తో చేపట్టిందని తెలిపారు .ఈ కార్యక్రమంలో రామావత్ రవి నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# న్యూ ఇయర్ వేడుకల వేళ హద్దులు దాటితే కఠినచర్యలు తప్పవు

- ఎస్సై బి ప్రవీణ్ కుమార్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 28**



మునగాల:న్యూ ఇయర్ వేడుకల్లో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో మండల ప్రజలకు సూచించారు.న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని,చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.వేడుకలను కుటుంబ సమేతంగా, ఇళ్లలో సంతోషంగా నిర్వహిం చుకోవాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్, రాష్,రాంగ్ రూట్ డ్రైవింగ్, దాడులు, బెదిరింపులకు పాల్పడడం,రోడ్లపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురి చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను బయటకు పంపించి ఇబ్బందులు పడవద్దన్నారు.మండల ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించుకోవాలన్నారు.

# రైతులకు కేఎల్ ఐ కెనాల్ నుంచి పైప్ లైన్ ద్వారా నీళ్లు అందించేందుకు సర్వే

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 28 నీలగిరి వార్త ప్రతినిధి**

తెలకపల్లి మండల పరిధిలోని గోలగుండం రైతులకు కేఎల్ ఐ కెనాల్ నుంచి పైప్ లైన్ ద్వారా నీళ్లు అందించేందుకు సర్వే నిర్వహిస్తున్న గ్రామ సర్పంచ్ మాధవరం గోవర్ధన్ రావు. మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.



# ప్రక్రియ: నానీలు

రచన: కట్టెకోల చిన నరసయ్య
చరవాణి: 9951260316

తాబేలుజి
నడకలో మురికి కాల్వలు
మనిషిజి
రక్తం మరిగిన దోమలు
ఐసీయూలో
శవాలకు వైద్యం
ప్రాణం
కోసం తల తాకట్టు
అండమాన్ జైల్లో
స్వాతంత్రోద్యమకారులు
అండా జైల్లో
విప్లవోద్యమకారులుజి
నాటిజి
పోరాటం పరాయి పాలనపై
నేటిజి
ఉద్యమాలు స్వదేశీ పాలనపై
దోపిడీజి
ఆలింగనంలో రాజ్యం
ప్రశ్నిస్తేజి
పాలకులకు శత్రుత్వమే

# చిట్కుల్ మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్చెరు / నీలగిరి వార్త ప్రతినిధి

ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణం, జాతర మహోత్సవాల్లో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్న రాములు యాదవ్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, నాగభూషణం, శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు, గ్రామస్థాయి, కార్యకర్తలు పాల్గొన్నారు.





# మొయినాబాద్ మండలంలో కాంగ్రెస్ లో చేరిన సర్పంచి

నీలగిరి వార్త ప్రతినిధి

మొయినాబాద్ మండలం కుత్బుద్దీన్ గూడ గ్రామంలో నిర్వహించిన నూతన పాలకవర్గ సన్మాన కార్యక్రమంలో పాల్గొని, సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డుమెంబ్లకు శాలువాలు వేసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన చేవెళ్ల శాసనసభ్యులు లి"కాలే యాదయ్య తో పాటు కాంగ్రెస్ లీడర్ షాబాద్ దర్శన్ ఉన్నారుఅనంతరం ఎమ్మెల్యే సమక్షంలో గ్రామ "సర్పంచ్ మహమ్మద్ పాషా" కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న మంచి పనులకు ఆకర్షణ ఎత్తులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని సర్పంచ్ చెప్పారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ



# కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 141 వ సంవత్సరం

## కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరనసర్పంచ్ మంగమ్మ -రతన్ సింగ్

నాగర్ కర్నూల్, డిసెంబర్ 28,నీలగిరివార్త

కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 141 వ సంవత్సరం సందర్భంగా ఆదివారం దేవదారికుంట తాండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించిన సర్పంచ్ మంగమ్మ రతన్ సింగ్ ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ.దేశ స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి వరకు ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తూ రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ లు కాత్రావత్ బుజ్జి భీముడు, మూడవత్ సాలి, మూడవత్ మత్రు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాత్లావత్ కృష్ణ, మాజీ వైస్ ఎంపిపి నేనావత్ వెంకటేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రతన్ సింగ్, బిచ్య, ఇస్లావత్ రమేష్, శ్రీను, గోవిందు, జగన్, రమేష్, పుల్య, మీట్యి, దస్రూ, యూత్ కాంగ్రెస్ నాయకులు గోవింద్ సింగ్,



# రెసోనెన్స్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో రెసో ఫాస్ట్ స్కాలర్షిప్ టెస్ట్

## - ఐఐటి,నీట్ పరీక్షలకు అత్యుత్తమ శిక్షణ

నీలగిరి వార్త, సూర్యాపేట:-

విద్యార్థులు టాలెంట్ టెస్టులను సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్ రెసోనెన్స్ జూనియర్ కళాశాల సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల డీజిఎం, ఎస్ఏఈ నాగిరెడ్డి తిరుమలరెడ్డి, ఆ కళాశాల జోనల్ హెడ్ ఈ.రాములు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల మహర్షి డిగ్రీ కళాశాలలో రెసోనెన్స్జూనియర్ కళాశాల వారి రెసో ఫాస్ట్ స్కాలర్షిప్ టెస్ట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కాలర్షిప్ టెస్ట్ కు విద్యార్థుల నుంచి మంచి స్పందన వచ్చినట్లు తెలిపారు. రెసో ఫాస్ట్ స్కాలర్షిప్ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన వారికి ఫీజులో రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. టూ లెవెల్స్ ఎగ్జామ్, ఇంటర్వ్యూ ద్వారా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తమ కళాశాలలో ఉచిత విద్యను అందించనున్నట్లు చెప్పారు. ఇంటర్మీడియట్ లో ఎంపీసీ, బైపీసీ కోర్సులతో పాటు పాటు జాతీయ స్థాయి పరీక్షలైన ఐఐటి జేఈఈ, నీట్ తో పాటు శాట్, ఐఈఎల్ టిఎస్ పరీక్షలకు అత్యుత్తమ శిక్షణను అందిస్తున్నట్లు చెప్పారు. ఐఐటి, నీట్ వంటి పరీక్షలలో సీట్లను సాధించడమే లక్ష్యంగా హైదరాబాదులోని వివిధ ప్రాంతాలలో రెసిడెన్షియల్ తో పాటు డే స్కాలర్ విధానంలో తమ కళాశాల బ్రాంచ్ లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటి వాతావరణాన్ని తలపించే విధంగా హాస్టల్ వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. తమ విద్యార్థులు



అనేక జాతీయ స్థాయి ఎంట్రన్స్ టెస్ట్ లలో ఉత్తమ ర్యాంకులను సాధించినట్లు తెలిపారు. గత సంవత్సరం ప్రతి నలుగురిలో ముగ్గురు సీట్లు పొందినట్లు చెప్పారు. ఆఫ్ లైన్ స్కాలర్షిప్ టెస్ట్ కు హాజరు కాని విద్యార్థులకు ఆన్ లైన్ విధానంలో పాల్గొనవచ్చని తెలిపారు. విద్యార్థులకు ఇంటర్ కోర్సులతోపాటు ఆ తర్వాత రాసే ఎంట్రెన్స్ టెస్టులు, పరీక్ష విధానం, మార్కులు, ఏ విధంగా ప్రిపేర్ కావాలనే అంశాలపై కెరియర్ మార్గదర్శన్ సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వందేళ్ల కమ్యూనిస్టు పార్టీకి జేజేలు

## - న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో కమ్యూనిస్ట్ పార్టీ వందేళ్ల సభ

నీలగిరి వార్త, సూర్యాపేట:-

దొరతనానికి ఎదురు నిలబడి, వెట్టి చాకిరి నుండి విముక్తి కల్పించి, వందేళ్లుగా శ్రామిక వర్గం వైపు నిలబడి పోరాడుతున్న కమ్యూనిస్టు పార్టీకి అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి. కోటేశ్వరరావు జేజేలు తెలిపారు. భారతదేశంలో కమ్యూనిస్ట్ పార్టీ ఆవిర్భవించి వంద ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రం లోని కామ్రేడ్ చంద్రపుల్లా రెడ్డి విజ్ఞాన కేంద్రం లో సిపిఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్ కుమార్ అధ్యక్షతన ఘనంగా సభ నిర్వహించారు. అదేవిధంగా సూర్యాపేట పట్టణ కేంద్రం లో ర్యాలీ కొత్త బస్ స్టాండ్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎఐ కె ఎమ్ ఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి. కోటేశ్వరరావు మాట్లాడుతూ 1925లో ప్రారంభమైన కమ్యూనిస్ట్ పార్టీ ప్రస్థానం నేటికీ అలుపెరగని పోరాటాలతో కొనసాగుతోందని కొనియాడారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమం నుండి నేటి కార్మిక హక్కుల పోరాటం వరకు ఎర్ర జెండా ఎప్పుడూ పీడిత ప్రజల పక్షాన నిలిచిందని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా భూమి, భుక్తి, విముక్తి కోసం సాగించిన వీరోచిత పోరాటం ప్రపంచ చరిత్రలోనే నిలిచిపోతుందని, ఆ స్ఫూర్తితోనే నేటి తరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ప్రస్తుత పాల కుల విధానాల వల్ల కార్మిక లోకం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని, దేశాన్ని 11ఏళ్లుగా పాలిస్తున్న మోడీ బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, మతతత్వ విధానాలను ఎండగట్టాల్సిన బాధ్యత దేశ పౌరులపై ఉందని, కార్మిక,రైతు వ్యతిరేక





చట్టాలకు వ్యతిరేకంగా పోరాడాలని, గత 15 ఏళ్లుగా 75 రకాల పరిశ్రమలలో వేతన సవరణలు చేయకపోవడం దారుణమని విమర్శించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చడమే కాకుండా, ఆ పథకానికి రాష్టం 40% నిధులు ఇవ్వాలని చెప్పడం ద్వారా కేంద్రం రాష్ట్రాలపై అదనపు భారం మోపుతుందని, ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే చర్యలో భాగంగానే బీజేపీ ఈ విధానాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. కమ్యూనిస్ట్ పార్టీ వందేళ్ల ఉత్సవం కేవలం వేడుక మాత్రమే కాదని, ఇది రాబోయే రోజుల్లో ప్రజా వ్యతిరేక విధానాలపై సాగించే పోరాటాలకు పునరంకితం కావాల్సిన సమయమని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి నాగయ్య, పి. లక్ష్మయ్య, బి. శంకర్, కే. సైదులు, డి. కొత్తపల్లి సర్పంచ్ సంధ్య, పి. కిరణ్, ఉదయగిరి, వి నరసింహారావు నాగమల్లు, బొల్లె వెంకన్న, లింగయ్య, పి. సింహాద్రి, భరత్, నర్సక్క, నాగయ్య ఉమేష్ సామేలు గోవర్ధన్, వెంకట్ యాదవ్, శ్రీను, రవి, నాగయ్య నర్సిరెడ్డి, ఉప్పాల్లయ్య, దశరద, సోమయ్య, రాఖీ, బాలరాజు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేసేంతవరకు ఎమ్మార్పీఎస్ ఉద్యమం నిరంతరం కొనసాగుతూనే ఉంటది

## - ఎమ్మార్పీఎస్ & ఎం.ఎస్.పి.రాష్ట నాయకులు మునగాల మండల ఇన్చార్జి యర్ర వీరస్వామిమాదిగ
## - మునగాల ఎమ్మార్పీఎస్ మండల కమిటీఆధ్వర్యంలో 5వరోజు కొనసాగిన రిలే నిరాహారదీక్షలు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త:

డిసెంబర్ 28

మునగాల:మునగాల ఎమ్మార్పీఎస్, ఎం. ఎస్.పి. అనుబంధసంఘాల ఆధ్వర్యంలో ఆదివారం. 5.వ.రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు దళిత జాతి యువకుడు కర్ల రాజేష్ మృతికి కారకులైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి మరియు పోలీస్ సిబ్బందిని సస్పెండ్ చేసే వరకు ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆగదు, నిరంతరం కొనసాగుతాయని, కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు పిలుపుమేరకు మునగాల మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్,మహనీయుల,విగ్రహాలవద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఈరోజుతో 5వ రోజుకు చేరుకున్నాయి ఈసందర్భంగా మునగాల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య అధ్యక్షతన జరిగింది, ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు మునగాల మండల ఇన్చార్జి యర్ర వీరస్వామి మాదిగ మాట్లాడుతూ కర్ల రాజేష్ చనిపోయి ఇన్ని రోజులు కావస్తున్న కోదాడ సిఐ గారిని సస్పెండ్ చేసి చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని జిల్లా పోలీసు డిపార్ట్మెంట్ ఎందుకు సపోర్ట్ చేస్తుంది ఒక్కసారి సమాజానికి తెలియజేయాలి



సురేష్ రెడ్డిపై అట్రాసిటీ కేసు చేసి సస్పెండ్ చేసేంతవరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఇంకా బలోపేతం చేస్తామని ఆయన తెలియజేసినారు,ఈదీక్ష శిబిరం కార్యక్రమంలో,ఎం.ఎస్. పి. జిల్లా ప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, మాజీ సర్పంచ్ సిర్ర శ్రీనివాస్, స్వేరో కోదాడ నియోజకవర్గకార్యదర్శి గద్దల మోహన్ కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు మొలుగూరి వెంకటేశ్వర్లు,ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖఅధ్యక్షులు గుడిపాటి పెద్ద కనకయ్య మాదిగ,లంజపల్లి వెంకటేశ్వర్లు, మునగలేటి శ్రావణ్, లంజపల్లి వినయ్ కుమార్, బాలాజీ, అనంతరం స్వేరో కోదాడ నియోజకవర్గ కార్యదర్శి గద్దల మోహన్ కుమార్, పండ్ల రసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు,

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ,ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## - దేశానికి స్వాతంత్త్యం తెచ్చిన పార్టీతెలంగాణ ఇచ్చిన పార్టీ,, కాంగ్రెస్ పార్టీజిల్లాకాంగ్రెస్ పార్టీనాయకులు నల్లపాటి శ్రీనివాస్
## - ప్రజాపాలన తో ముందుకు నడుస్తున్న పార్టీకాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి

మునగాల ప్రతినిధి నీలగిరివార్త:

డిసెంబర్ 28

మునగాల:భారత జాతీయ కాంగ్రెస్ 141వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మునగాల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో పార్టీ పతకావిష్కరణ చేసి కేక్ కట్ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జయపాల్ రెడ్డిఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లాకాంగ్రెస్ పార్టీనాయకులు నల్లపాటి శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు,లు హాజరైఈసందర్భంగా వారు మాట్లాడుతూ,కాంగ్రెస్ కార్యకర్తలకు, అభిమానులకు, నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ అంటే ప్రజల కోసం పోరాటం,కాంగ్రెస్ అంటే అభివృద్ధి, సంక్షేమం,కాంగ్రెస్ అంటే ప్రజల భవిష్యత్ అని దేశ స్వాతంత్ర్యానికి పునాది వేసి, సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ దేశాన్ని ముందుకు నడిపిస్తున్న ఏకైక పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 1885 డిసెంబర్ 8న బొంబాయిలో 72 మంది తో ఏర్పడ్డ జాతీయ కాంగ్రెస్ పార్టీ నేడు దేశంలోని 140 కోట్ల ప్రజల హృదయాలను గెలుచుకుందన్నారు.దేశ స్వాతంత్రం కోసం ప్రజల్లో జాతీయ భావాన్ని రేకెత్తించి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన పార్టీ కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు.దేశంలో ప్రజలను ఐక్యం చేసి బ్రిటిష్ వారి నుంచి దేశానికి స్వాతంత్ర్యం తేవడంలో కీలక పాత్ర వహించింది కాంగ్రెస్ అని అన్నారు. ఎంతో మంది స్వతంత్ర పోరాటంలో భాగస్వాములు అయ్యి కుటుంబాలను, ఆస్తులను త్యాగం చేసి ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో దేశంలో ప్రజలు తీవ్రమైన పేదరికంలో ఉన్నారని తెలిపారు. ఒకవైపు ప్రజలు కనీస అవసరాలు తీర్చడం, మరోవైపు దేశాన్ని పటిష్టం చేయడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చేసిన సేవలు ప్రజలు మరవలేరన్నారు.50 ఏళ్ల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ప్రపంచంలో ఒక బలమైన ఆర్థిక పరిపుష్టి గల దేశంగా తీర్చిదిద్దిందని చెప్పుకొచ్చారు. గాంధీ, నెహ్రూల కలయిక ఈ దేశానికి ఎంతో మేలు చేసిందన్నారు. వేలాది మంది త్యాగం, వారి జైలు జీవితం వారి నిస్వార్థ సేవతోనే నేడు మనం స్వతంత్ర దేశంలో అన్ని హక్కులను అనుభవిస్తూ జీవిస్తున్నా






మన్నారు. కాంగ్రెస్ పార్టీ 140 ఏళ్లుగా ఈ దేశంలో ఒక పటిష్టమైన పార్టీగా నెలదొక్కుకుందంటే ఆ పార్టీ మూల సిద్ధాంతాలు.. పార్టీలోని నాయకులు కారణమన్నారు. శ్రీమతిసోనియమ్మ, పీ.వీ, మన్మోహన్, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, లాంటి వాళ్ళు దేశం కోసం నిరంతరం శ్రమించారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షలను తీర్చినా అది కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యం అయ్యిందని చెప్పుకొచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి ఫలితంగా అధికారంలోకి వచ్చామన్నారు. ఈకార్యక్రమంలో ఐఎన్టియుసి జిల్లాఅధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్, ఉప్పుల జానకి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, కాలే సామెల్, గన్నా నరసింహారావు, సంజీవ్, పవన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము ఈధరావు,ఉపసర్పంచ్ కాసర్ల వెంకట్, లంజపల్లి శ్రీను, మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయి, తదితరులు పాల్గొన్నారు.

# వాజ్పాయ్ శత జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో

- కొణిజర్లలో ఉచిత వైద్య శిబిరం
- 153 మందికి సేవలు అందించిన వైద్యులు
- ఉచితంగా వైద్య పరీక్షలు, మందుల పంపిణీ

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 28:**

శ్రీ వాజ్పాయ్ శత జయంతి ఉత్సవాల ఖమ్మం కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రమైన కొణిజర్లలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కమిటీ అధ్యక్ష కార్యదర్శులు దుద్దుకూరి వెంకటేశ్వరరావు, మందదడపు ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎలమందుల మధుల నేతృత్వంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక సూపర్ జిమ్స్ పాఠశాలలో ఏర్పాటుచేసిన శిబిరం ప్రారంభోత్సవ సభలో జిల్లా కాంగ్రెస్ నాయకులు సూరంపెల్లి రామారావు మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరం నిర్వాహకులను ఆయన అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలను మునుముందు మరిన్ని చేపట్టి పేదలకు సేవలు అందించాలని ఆయన కోరారు. అనంతరం కొనిజర్ల గ్రామ ఉపసర్పంచ్ కొనకంచి గోపయ్యతో కలిసి వారు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఖమ్మంకు చెందిన మెట్రో హాస్పిటల్స్ యాజమాన్యం వారి సహకారంతో హాస్పిటల్ వైద్యులు ఈ శిబిరంలో పాల్గొని దాదాపు 153 మంది రోగులకు వైద్య సేవలు అందించారు. మెట్రో హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ పలిమెల రమేష్ బాబు తన సిబ్బందితో వచ్చి ఈ సేవలలో పాల్గొన్నారు. మెట్రో హాస్పటల్ వైద్యులు డాక్టర్ జంగం సాయి కిరణ్ , డాక్టర్ పలిమెల దివ్య, డాక్టర్ పరికెల రాము గౌడ్ లు వైద్య సేవలు అందించారు. రోగులను పరీక్షించి, అవసరమైన వైద్య పరీక్షలు చేయించి, వారికి ఉచిత సేవలతో పాటు, ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వాసు, కొనతం ఉమాశంకర్, శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి ఉత్సవాల కమిటీ కార్యదర్శి వైదేహి, కోశాధికారి మల్లెంపాటి రమేష్, ఉపాధ్యక్షులు సిద్ధారెడ్డి సుబ్బారెడ్డి, గుత్తా వెంకటేశ్వరరావు, బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు నరేష్, సమరసతా వేదిక జిల్లా అధ్యక్షులు బోయినపల్లి కోటిరెడ్డి, బోనకల్లు వైస్ ప్రెసిడెంట్ యార్లగడ్డ రాఘవ తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాధికారం లక్ష్యంగా బీసీఎస్సీఎస్టీ జాక్

- జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక
- జిల్లా కన్వీనర్‌గా ములకలపల్లి సంగమేశ్వరరావు
- కోకన్వీనర్లుగా ఏడుగురు ఎంపిక

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 28 :**

సమాజంలో 90 శాతం జనాభా కలిగిన బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రాజ్యాధికారం సాధించడమే ప్రధాన లక్ష్యంగా బీసీ–ఎస్సీ–ఎస్టీ జాక్ జిల్లా కమిటీ పనిచేస్తుందని నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా కన్వీనర్ ములకలపల్లి సంగమేశ్వరరావు తెలిపారు. ఖమ్మం నగరంలోని పూలే–అంబేద్కర్ మీటింగ్ హాల్‌లో ఆదివారం జిల్లా స్థాయి బీసీ–ఎస్సీ–ఎస్టీ జాక్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కన్వీనర్ ములకలపల్లి సంగమేశ్వరరావు అధ్యక్షత వహించారు. సమావేశంలో జిల్లా కమిటీతో పాటు మండల కమిటీల విస్తరణపై విస్తృతంగా చర్చించి, ఏకాభిప్రాయంతో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గత డిసెంబర్ 23న డాక్టర్ విషారదన్ మహారాజు ఆధ్వర్యంలో ఎంపికైన జిల్లా కమిటీని ఈ సమావేశంలో అధికారికంగా ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఇప్పటివరకు రాజకీయంగా నిర్లక్ష్యానికి గురవుతున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. సామాజిక న్యాయం, సమానత్వం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం జాక్ వేదికగా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.

**ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా కమిటీ వివరాలు**

జిల్లా కన్వీనర్ గా ములకలపల్లి సంగమేశ్వరరావు కోకన్వీనర్లు గా యలమందల జగదీష్, బానోతు బద్రునాయక్, కొర్లపాటి రాఘ వులు, దావ ముత్యాలరావు, జక్కుల రాజేష్, కటకం వెంకటలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులుగా లింగన్నబోయిన లక్ష్మణ్, రావుల హనుమంతరావు, బండి నాగేశ్వ రావు, నాసబోయిన నరేష్, కంది రమేష్, ఆంతోని సురేష్, కర్నే రామారావు, ఆకారపు కోటేశ్వరావు, వాసం సైదులు, ఇనప అనిల్ కుమార్, మేడి బసవయ్య, బత్తుల వీర బాబు, నర్ల శేషయ్య ముదిరాజ్, ధారా వెంకయ్య, పీఆర్ దేవి, ఆర్కే నాయుడు, అనిక నాగేశ్వరరావు యాదవ్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి మండలంలో బీఎస్సీఎస్టీ జాక్ కమిటీలను బలోపేతం చేసి, ప్రజా సమస్యలపై నిరంతర ఉద్యమం చేపడతామని తెలిపారు.



# డెస్క్ జర్నలిస్టులందరికీ పూర్తిస్థాయిలో న్యాయం చేస్తాం

- బస్ పాస్ లతో సహా ఇతర అన్ని సంక్షేమ పథకాలు వారికి వర్తింపజేయిస్తాం
- అవాస్తవాలతో కొందరు తప్పుడ్రోవ పట్టిస్తున్నారు
- టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ

**హైదరాబాద్ :**

జర్నలిస్టుల సంక్షేమం కోసం గత 70 ఏళ్లుగా పాటుపడుతున్న తమ సంఘం డెస్క్ జర్నలిస్టులకు ప్రభుత్వం అన్యాయం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, బస్ పాస్ లతో సహా అన్ని సంక్షేమ పథకాలను వారికి వర్తింపజేసేందుకు తాము ప్రభుత్వంతో చర్చించి పూర్తి స్థాయిలో న్యాయం చేస్తామని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ భరోసా ఇచ్చారు. డెస్క్ జర్నలిస్టులను ఇతర జర్నలిస్టులను తాము వేరుగా చూడడం లేదని, వారికి కూడా బస్ పాస్ లతో సహా ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటిని తప్పకుండా వర్తింప చేయిస్తామని అన్నారు.ఆదివారం బషీర్ బాగ్ లోని యూనియన్ కార్యాలయంలో జరిగిన (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర ముఖ్యుల సమావేశానంతరం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, రాష్ట్ర నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 10 ఏళ్ల కాలంలో డెస్క్ జర్నలిస్టులకు కొంత మందికి మాత్రమే అక్రిడేషన్ కార్డులు ఇచ్చారని, కానీ ఇప్పుడు తాము డెస్క్ లో పనిచేసే జర్నలిస్టులందరికీ మీడియా కార్డులు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డుతో పాటు ఇతర సంక్షేమ పథకాలను వర్తింపజేసేలా కృషి చేస్తామన్నారు. అదేవిధంగా నానాటికి జర్నలిజంలో అడుగంటుతున్న విలువలను పెంపొందించేందుకే కొన్ని కట్టుదిట్టమైన నిబంధనలతో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 252 జీవోను తీసుకొచ్చిందని ఆయన తెలిపారు. ఉనికి చాటుకోవడానికి కొన్ని సంఘాలు, డెస్క్ జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందంటూ గగ్గోలు పెట్టడంలో వాస్తవం లేదని, అబద్ధాలు, కల్పితాలతో వాళ్ళు చేస్తున్న అపోహలు నమ్మవద్దని ఆయన జర్నలిస్టులను కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత జర్నలిస్టులకు ఇచ్చిన అక్రిడేషన్ కార్డులు ఎంతవరకు పని చేశాయో, దానికి కారణం ఎవరన్నది ప్రతి జర్నలిస్ట్ కు తెలుసునన్నారు. జర్నలిస్టులను తీవ్ర నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న సంఘాలే నేడు జర్నలిస్టులకు మేలు జరుగుతోందంటే ఓర్చుకోలేకనే రోడ్లపైకి వచ్చి ఆందోళనకు దిగుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుంటే పోరాటం చేసే ఏ సంస్థలకైనా, ఏ సంఘాల కైనా టియుడబ్ల్యూజే మద్దతు ఉంటుందని, అయితే ఆ పోరాటం సహేతుకమైనది అయి ఉండాలన్నారు. 252 జీవో తో 13వేల అక్రిడేషన్ కార్డులు తగ్గుతున్నట్లు ఆందోళన చేస్తున్న సంఘానికి ఎవరు చెప్పారని ఆయన ప్రశ్నించారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేటేషన్ కార్డులు అందేలా చేయడమే టియుడబ్ల్యూజే ప్రధాన ధ్యేయం అన్నారు. 1996 సంవత్సరానికి ముందు ఉమ్మడి రాష్ట్రంలో కేవలం 3 వేల అక్రిడేషన్ కార్డులు మాత్రమే ఉండేవని, అప్పటి తమ సంఘం ప్రభుత్వంతో కొట్లాడి గ్రామీణ విలేకరులందరికీ మండలాల వారీగా అక్రిడిటేషన్లు ఇప్పించిన చరిత్ర తమకు ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 3వేల అక్రిడిటేషన్ లను 12వేలకు పెంచిన ఘనత తమ సంఘానిదేనన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా 23 వేల అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చామని గొప్పలు చెబుకుంటున్న మిత్రులు , పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా అదే సంఖ్యలో అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చారన్న విషయాన్ని మర్చిపోతున్నారని గుర్తు చేశారు. కార్డుల సంఖ్య ముఖ్యం కాదని, ఆ కార్డులతో ఎన్ని సంక్షేమ పథకాలను అమలు చేసారో, వాటి కోసం ఎన్ని ఉద్యమాలు చేసారో చెబితే బాగుంటుందన్నారు. 252 జీవో తెచ్చి జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని విమర్శించడం సరైంది కాదన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ ఆధ్వర్యంలో ఏడుగురు ప్రముఖులైన పాత్రికేయులతో కమిటీ ఏర్పాటై, ఐదారుసార్లు సమావేశమై మార్గదర్శకాలు రూపొందించిన విషయం గగ్గోలు చేస్తున్న మిత్రులకు తెలియదా? అని విరాహత్ ప్రశ్నించారు. సమాచార శాఖ కమిషనర్ తో పాటు ఆంధ్రజ్యోతి మాజీ సంపాదకులు కే.శ్రీనివాస్, ది హిందూ పత్రిక పొలిటికల్ ఎడిటర్ రవికాంత్ రెడ్డి, వి6 వెలుగు పత్రిక సీఈవో అంకం రవి, సియాసత్ ఎడిటర్ ఆమెర్ అలీ ఖాన్, ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ నాయకుడు కె.ఎన్.హరి తదితరులతో వేసిన కమిటీ రూపొంది ంచిన నిబంధనల మేరకే 252 జీవో వచ్చిందన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్య మంత్రి కేసీఆర్ సూచనల మేరకు జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల నియమ నిబంధనలు రూపొందించేందుకు సీనియర్ సంపాదకులు రామచంద్రమూర్తి ఆధ్వర్యం లో ఏర్పాటైన కమిటీ సూచించిన సిఫార్సు లను అప్పటి మీడియా అకాడమీ చైర్మన్ ఎందుకు అమలు చేయలేదని ఆయన ప్రశ్నించారు. రామచంద్ర మూర్తి కమిటీ సిఫార్సులకు భిన్నంగా తీసుకువచ్చిన 239 జీవో తో జర్నలిస్టులకు అన్యాయం జరుగు తుంటే అప్పటి మీడియా అకాడమీ చైర్మన్, ఆయన సంఘం ఎందుకు నోరెత్తలే దన్నారు. ఆ జీవోతో చిన్న మధ్య తరహా పత్రికలకు, ఉర్దూ పత్రికలకు తీవ్ర అన్యా యం జరిగిందన్నారు. దాదాపు 4500 అక్రిడిటేషన్ కార్డులు తొగించబడ్డాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పోరా టాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం లో, తెలంగాణకు చెందిన యాజమాన్యాలు స్థాపించిన రెండు ప్రధాన పత్రికలకు అక్రిడిటేషన్లను అడ్డుకున్నది ప్రస్తుతం ఆందోళన చేస్తున్న సంఘమేనని విరాహత్ ఆరోపించారు. ఆ విషయంలో ప్రెస్ కౌన్సిల్ ను ఆశ్రయించి, ఆ పత్రికలకు న్యాయం చేసిన ఘనత తమ సంఘానిదే అని ఆయన గుర్తుచేసారు. అయితే గతంలో రాష్ట్రంలో జారీచేసిన దాదాపు 3 వేల అక్రిడిటేషన్ కార్డులు జర్నలిజం వృత్తితో సంబంధం లేని వారి చేతుల్లో ఉన్నట్లు తమ సంఘానికి అందిన ఫిర్యాదుల్లో తేలిందన్నారు. అడ్డదారుల్లో అక్రిడిటేషన్లు పొందిన వారే జర్నలిస్టులుగా చలామణి అవుతూ, ఇసుక వ్యాపారులను, రైస్ మిల్లర్లను, బిల్డర్లను, ఇతర వ్యాపారులను బెదిరిస్తూ పోలీసులకు చిక్కారని, వారిపై కేసులు నమోదు కావడం జర్నలిజం విలువలను మంటగలిపిందన్నారు. జర్నలిస్టులకు అన్యాయం జరుగుతోందంటూ ఆందోళనకు దిగిన ఆ సంఘం రాష్ట్ర కీలక నాయకుని కుటుంబ సభ్యులు నలుగురు మీడియా ఏజెన్సీ పేరుతో అక్రిడేషన్ కార్డులు పొందారని, అదే సంఘానికి చెందిన మరో రాష్ట్ర నాయకుని కుమారుడు యాదాద్రి భువనగిరి జిల్లా లోని ఓ గ్రామ సర్పంచ్ గా వ్యవహ రిస్తున్నప్పటికీ, అతనికి జర్నలిస్టు అక్రిడే షన్ కార్డు ఇవ్వడంపై తమ సంఘం ఆందోళన చేసి ఆ కార్డును రద్దు చేయించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో పనిచేసే బాయ్ కి కూడా ఓ పత్రికా బ్యూరో కార్డు అందించడం సిగ్గుచేటన్నారు. ఇలాంటి పద్ధతుల్లో అక్రిడిటేషన్ కార్డులు దుర్వినియోగం కాకుండా ఉండేందుకు, వాటికీ గౌరవం దక్కించే ఉద్దేశంతోనే కొన్ని కట్టుదిట్టమైన నిబంధనలతో 252 జీవో ను తెచ్చారని ఆయన పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కార్డులతో రిపోర్టర్లకు, డెస్క్ జర్నలిస్టులకు ఇంతకాలం ఏలాంటి ప్రయోజనం చేకూరలేదని, కనీసం ఇప్పుడైనా సంక్షేమ పథకాల కోసం ప్రభుత్వం పై ఒత్తిడి పెంచి, అక్రిడిటేషన్, మీడియా కార్డులు పొందే వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రయోజనాలు చేకూర్చేందుకు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. 252 జిఓ లో ఉన్న కొన్ని లోటు పాట్లను తాము గుర్తించామని, వాటిని సవరించేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు ఆయన స్పష్టం చేసారు. ఏది ఏమైనా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు, మీడియా కార్డులు అందించేందుకు తమ సంఘం తీవ్రంగా కృషి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ మాట్లాడుతూ ఇటీవల తమ సంఘం సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం ముందు రెండు వేల మంది జర్నలిస్టులతో నిర్వహించిన మహా ధర్నాతో ప్రభుత్వం దిగివచ్చి యుద్ధ ప్రాతిపదికన జీవో జారీ చేసిం దన్నారు. అయితే ఆస్తిత్వం కోసం, ఉనికిని చాటుకోవడానికి ఒక సంఘం తమ సంఘ జాతీయ నాయకుడిపై దుష్ప్రచారం చేస్తూ అలజడి సృష్టించడం సహించరానిదన్నారు. ఇప్పటివరకు తెలుగు రాష్ట్రాల్లో వర్కింగ్ జర్నలిస్టులకు అందిన సంక్షేమ పథకాలన్నీ తమ సంఘం పోరాట ఫలితమేనన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టీయుడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్లూరి రాములు, ఉపాధ్యక్షుడు గాడిపల్లి మధు, కార్యదర్శులు కె. శ్రీకాంత్ రెడ్డి, వరకాల యాదగిరి, జి. మధు గౌడ్, కోశాధికారి యం.వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏ. రాజేష్, తెలంగాణ చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షుడు యూసుఫ్ బాబు, హెచ్. యూ.జె అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్,మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, గొప్ప చరిత్ర కలిగిన పార్టీ ఏదైనా ఉంది కాంగ్రెస్ పార్టీ మాత్రమే నేడు ప్రజా పాలనతో ముందుకు నడిపిస్తున్నా పార్టీ ప్రజా ప్రభుత్వం నేడు తెలంగాణ రాష్ట్ర అగ్రస్థానంలో నిలిపాలని మాట్లాడారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు,నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నెల్లూరు భద్రయ్య,మహిళా నాయకురాలు శ్రీలత పసుపులేటి , వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ కనుమల్లపూడి రమేష్,దీజ సెల్ గూడిబోయిన వెంకన్నా,మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న,మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్,జెరిపోతుల సత్యనారాయణ, వంగవీటి నాగేశ్వరరావు,కొండలు,వాక శ్రీనాధ,కొమ్మూరి నరేష్,వెంకటేష్,కూరకుల నాగేశ్వరరావు, మోర మల్లయ్య ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




# పేదల అభ్యున్నతి కోసం పాటుపడే పార్టీ కాంగ్రెస్‌పార్టీ

- బలోపేతానికి కార్యకర్తలంతా ఐక్యమత్యంగా పని చేయాలి
- మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్

**రంగారెడ్డి జిల్లా నీలగిరివార్త డిసెంబర్ 29**

చేవెళ్ల న్యూస్ నవాపేట్ మండలంలోని పలు గ్రామాల సర్పంచులకు సన్మానంపేదల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, చేవెళ్ల మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం చేవెళ్ల మండలకేంద్రంలో కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... దేశ సేవలో 141 ఏళ్లు పూర్తిచేసుకుని కాంగ్రెస్ పార్టీ.. అదే స్ఫూర్తితో ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుంది అని 141ఏళ్ల ఘన చరిత్ర కలిగిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, పేదల సంక్షేమమే ధ్యేయంగా పార్టీ ముందుకు సాగుతుందన్నారు. ఎంతో మందిని నాయకులను చేసి ఉన్నత స్థానాల్లో నిలబెట్టిందన్నారు. దేశ అభివృద్ధి, ప్రజాసంక్షేమంలో ఎప్పుడూ ముందుండే కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలంతా ఐక్యమత్యంగా పని చేయాలన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం,ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం నవా పేట్ సర్పంచుల సంఘం అధ్యక్షులు దాదాపూర్ సర్పంచ్ బల్వంత్ రెడ్డిగారిని,నాగి రెడ్డిపల్లి సర్పంచ్ శేఖర్, మీనపల్లి కాలన్ సర్పంచ్ రమేష్, మాదిరెడ్డిపల్లి సర్పంచ్ గోపాల్ తదితర గ్రామాల సర్పంచులను శాలువతో సన్మానించి అభినందించారు. ఈకార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుండాల రాములు, డిసిసి ఉపాధ్యక్షులు పడాల రాములు,పల్గుట్ట మాజీ సర్పంచ్ నర్సిములు, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ గంగి యాదయ్య, చేవెళ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్దన్ నాయకులు ఖ శేఖర్ రెడ్డి, దీ మల్లారెడ్డి,ఎష్ట ప్రభాకర్,ఉరెళ్ల యాదయ్య, మైనార్టీ నాయకులు ఎం చాన్ పాషా, లియా కత్,బురాన్ సురేష్ రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు



# మార్చాల గ్రామంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**కల్వకుర్తి డిసెంబర్ 28 నీలగిరివార్త**

కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రధాని కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ పరాయి పాలన నుంచి దేశానికి విముక్తి కల్పించిన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు దేశ స్థితిగతిని మార్చి అభివృద్ధి పథంలో నడిపించడంలో తనదైన పాత్రను పోషించింది అనేక ఒడిదుడుకులను తట్టుకొని నిలబడుతూ దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పడంలో కాంగ్రెస్ పార్టీ కృషి ఎనలేనిది నేడు పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా పార్టీ కోసం జెండా మోసి ముందుకు నడిపిస్తున్న నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, వార్డు సభ్యులు, గ్రామస్తులు మరియు అభిమానులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# సిపిఐ నాయకులు విఎల్ నరసింహారెడ్డి సంస్కరణ సభ

- సిపిఐనాయకులు,ప్రజాస్వామికవాది, కార్మిక, కర్షక, పీడిత ప్రజల హక్కుల యోధుడు

- కామ్రేడ్ వి. ల్. నర్సింహా రెడ్డి సంస్మరణ సభ

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి వార్త కామారెడ్డి**

ఆదివారం నాడు సమయం:మధ్యాహ్నం 3గంటలకుస్థలం:పాత కాలేజీ గవర్నమెంట్ హై స్కూల్ రోడ్, కామారెడ్డి లో జరుగింది.అన్ని ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై అతనితో వరికున్న అనుబంధం, ప్రజల, కార్మికుల పట్లవున్న అతని అంకితభావాన్ని మననం చేసుకొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంస్మరణ సభకు సిపిఐ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ పశ్య పద్మ ముఖ్య అదితిగా హాజరైనారు. వారు మాట్లాడుతూ "వి యల్. నర్సింహా రెడ్డి గారు కామారెడ్డి లో మున్సిపల్, ఆర్టీసీ, హమాలీ, హాస్పిటల్ తదితర కార్మిక పోరాటాలు నడిపి ఎన్నో హక్కులు సాధించడానికి నిరంతరం కృషి చేసిన మహనీయుడు.ఉద్యమకాలంలో అనేక మందికి బెయిల్ ఇప్పించి పేదల వకీల్ గా పేరు ప్రక్యాతులు పొందిన వ్యకి.ఈ సభకున్యాయవాదులు వేణుగోపాల్, సిద్ధిరాములు, వెంకట్రాంరెడ్డి, నవీన్మరియు మున్సిపల్ సంఘ నాయకులు లక్ష్మణ్, నర్సింగరావు, సిపిఐ జిల్లా నాయకులు దశరథ్, బాలరాజ్, నాయకులు సిద్దిరాములు.లెక్చరర్ శంకర్ ఆర్టీసీ నాయకులు వెంకటి గౌడ్, కదిర్, వి. డి దాస్ తదితరులు పాల్గొన్నారు.





# మాతా శిశు కేంద్రంలో బ్లాంకెట్ ,పండ్ల పంపిణీ

- రెనే హాస్పిటల్ ఆధ్వర్యంలో

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రొఫెసర్ డా.బంగారి స్వామి పుట్టిన రోజును పురస్కరించుకొని రెనే హాస్పిటల్ లో స్థానిక మాతా శిశు కేంద్రంలో సుమారు 250 మంది పేటెంట్లకు బ్లాంకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రెనే హాస్పిటల్ లో అతి త్వరలో రోబోటిక్ కీలు మార్పిడి చికిత్సను అందరికీ అందుబాటులోకి తీసుకు రావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గుండె వ్యాధి నిపుణులు డా.సురేష్ కుమార్, క్రిటికల్ కేర్ వైద్యులు డా. కృష్ణా రెడ్డి, పీస్ కమిటీ సభ్యులు యం. ఏ. గఫార్ లయన్, ఫహద్ సిద్ధికి, కాంగ్రెస్ నాయకులు అస్గర్ హుస్సేన్, అబ్దుల్ రెహమాన్, మహమ్మద్ తాజ్, నాగరాజులతో పాటు రెనే హాస్పిటల్ నాన్ క్లినికల్ డైరెక్టర్ మేకల అరవింద్ బాబు, లీగల్ అడ్వైజర్స్ సంతోష్ కుమార్, రాజేష్ మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీ సరస్వతీ శిశుమందిరాల పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి తరలి రావాలని పిలుపు

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త.**

స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల 04/0 1 /2026 ఆదివారం రోజున జరిగే పూర్వ విద్యార్థుల సమ్మేళన భాగంగా 28/12/26 ఆదివారం రోజు ప్రబంధకారిని సభ్యులు మరియు పూర్వాచార్యులు మరియు పూర్వ విద్యార్థులు సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో అత్యధిక సంఖ్యలో పూర్వ విద్యార్ధులు పూర్వ ఆచార్యులు పాల్గొనాలిని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హరిస్మరణ్ రెడ్డి ఇందుర్ విభాగ్ కార్యదర్శి , కామారెడ్డి జిల్లా అధ్యక్షులు డా.శ్యామ్సుందర్ రావు ఉపాధ్యక్షులు గంగారెడ్డి , కమిటీ సభ్యులు ప్రతాప్ గౌడ్ బొడ్డు శంకర్ ముప్పారపు ఆనంద్ ,పబ్బ శ్రీనివాస్ సురేందర్ రెడ్డి. నిత్యానందం సూర్య ప్రకాష్ , శ్యారంగుల రామ్ రెడ్డి పాఠశాలప్రధానాచార్యులు శ్నాగభూషణం అకాడమిక్ ప్రిన్సిపల్ శ నాగేష్ , ప్రాథమిక పాఠశాల ప్రధానాచార్యులు శ్రీమతి శ్యామల మాతాజీ గారు, పూర్వ విద్యార్థులు ఆచార్య బృందం పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి హాజరయ్యేవారు మరియు వివరాలకు దయచేసి 31 డిసెంబర్ లోపు రిజిస్టర్ చేసుకోగలరు.రిజిస్ట్రేషన్ లింక్: %https://f orms. gle/tDuV94HVjnGL9KRT6%మరింత సమాచారం కొరకు సంప్రదించండి: 9490567960,93811 67989




# ఆల్ ఇండియాఎరుకల హక్కుల పోరాట సమితి సమావేశం

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

హైదరాబాద్ లోని సూర్య లోక్ కంప్లెక్స్ లో జరిగిన ఎరుకల హక్కుల పోరాట సమితి జనరల్ బాడీ సమావేశం జరిగిందని, ముఖ్యఅతిథిగా వలిగి ప్రభాకర్ పాల్గొన్నారు వలిగి ప్రభాకర్ ఎరుకల దేవరయ సాయిలు రాష్ట్ర అధ్యక్షులు మానుపాటి కృష్ణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మానుపాటి రవి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర పూర్తి కమిటీని ప్రకటించడం . ఈరోజు నుండి వీరు ఎరుకల సమాజం కోసం. ఎరుకల హక్కుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో సంఘాన్ని బలోపేతం చేసి ఎరుకల ప్రజలకు సామాజిక, ఆర్థిక, రాజకీయంగా, ఎరుకల ప్రజలు ఎదిగటానికి కృషి చేయాలని జాతీయ అధ్యక్షులు వలిగి ప్రభాకర్ ఎరుకల సూచించారు . ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు దేవరయ సాయిలు మాట్లాడుతూ ఎరుకల ప్రజలకు ప్రభుత్వం ప్రత్యేక స్కీములు ప్రవేశపెట్టాలని గత ప్రభుత్వం ఎరుకల వారికి ఉన్నటువంటి స్కీములను ఎత్తివేయడం జరిగింది ఎరుకల ప్రజల చైతన్యం కోసం ఎరుకల హక్కుల పోరాట సమితి నిరంతరం పనిచేస్తుందని పేర్కొన్నారు. మానుపాటి కృష్ణయ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎరుకల ప్రజల చైతన్యం కోసం ఎరుకల హక్కుల కోసం ఎరుకల హక్కుల పోరాట సమితి పనిచేస్తుందని అలాగే ప్రభుత్వం ఎరుకల వారికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎరుకల అభివృద్ధి కోసం ఏకలవ్య కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానుపాటి రవి మాట్లాడుతూ ఎరుకల ప్రజల కోసం ప్రభుత్వం వెంటనే ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఎరుకల విద్యార్థులకు స్కాలర్షిప్లు పెంచాలని ఏకలవ్య కార్పొరేషన్ ద్వారానే ఎరుకలలకు అభివృద్ధి జరుగుతుందని ఎరుకలకు పది లక్షల వరకు బ్యాంకుల పోచకత్తు లేకుండా రుణాలు మంజూరు చేయాలని గతంలో ఉన్నటువంటి స్కీములను పునరుద్ధరించి ఎరుకల అభివృద్ధి కోసం ప్రభుత్వం పనిచేయాలని అలాగే ఎరుకల ఎరుకల విద్యార్థులకు విదేశీ విద్యా గురించి అవగాహన కల్పించి వారితో ప్రత్యేక శిక్షణ తరగతులు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని రాజకీయ రంగాలలో ఎరుకల ప్రజలకు చాలా అన్యాయం జరుగుతుంది ప్రభుత్వం మైదాన ప్రాంత ఎరుకల సామాజిక వర్గానికి రిజర్వేషన్ అందే విధంగా రిజర్వేషన్ల తీసుకువచ్చి మైదాన ప్రాంతానికి సీట్లు కేటాయించాలని సందర్భంగా తెలియజేశారు. గ్రామపంచాయతీ ఎలక్షన్లో ఎరుకల ప్రజలకు చాలా అన్యాయం జరిగిందని ఇకనైనా ఎంపీటీసీ జెడ్పిటిసి స్థానాలలో ఎరుకల ప్రజల జనాభా ఉన్న ప్రదేశాలలో రిజర్వేషన్ కల్పించి రాజకీయ అభివృద్ధి కోసం ప్రభుత్వం పాలుపంచుకోవాలని కోరారు ఎరుకల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు వలిగి ప్రభాకర్ మార్గదర్శకంలో కమిటీ పూర్తిగా పనిచేస్తుందని కమిటీకి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తామని పేర్కొన్నారు .జాతీయ అధ్యక్షులు వలిగి ప్రభాకర్, దేవరాయ సాయిలు మానుపాటి కృష్ణ మానుపాటి రవి దాసరి కిషన్ ఎరుకల నూతన కమిటీని పేర్కొనడం జరిగింది ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వోల్గుమన్ బలరాం వజ్జగిరి అంజయ్య వెలుగు వెంకట్ బిజిలి శ్రీనివాస్ రుద్రాక్ష భాస్కర్ మానుపాటి బుచ్చయ్య బిజిలి శ్రీనివాస్ బిజిలి శ్యామ్ బిజిలి దేవేందర్ కట్ట రాజు అంగడి ధనుంజయ్ సునీత్ రాజేశం ఉమ్మడి వరంగల్ ఉమ్మడి నల్గొండ ఉమ్మడి మహబూబ్నగర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల నుండి మరికొంతమందిని నియమించడం జరిగినది నియమించిన కమిటీ జాతీయ కమిటీ సభ్యులకు రాష్ట్ర కమిటీ సభ్యులకు జిల్లా కమిటీ మండల కమిటీ సభ్యులకు సభ్యులకు ఎరుకల నాయకులకు కుర్రు ప్రజలకు మహిళా నాయకులకు ధన్యవాదాలు జై భీలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఎరుకల ఉద్యోగుల సమాఖ్య జాతీయ అధ్యక్షులు దాసరి కిషన్ ఎరుకల ఎరుకల మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు బొలుగుల భాగ్య ప్రధాన కార్యదర్శి రజిత ఎరుకల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూతాడి నరసింహ ఎరుకల నాయకులు మహిళలు పాల్గొన్నారు.



# శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్య నారాయణ రావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా స్వామి వారికి ప్రీతికరమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు ప్రోటోకాల్ ఏఈఓ జి.అశోక్ కుమార్ శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదాన్ని ఎమ్మెల్యే కి అందజేశారు ఈ కార్యక్రమంలో వారి వెంట పర్యవేక్షకులు రాజేందర్ జూనియర్ అసిస్టెంట్ కుమార్ నరాల రాజు ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.






# కార్మికులే బుద్ధి చెబుతారు - కాంపల్లి సమ్మయ్య

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

ఐ.ఎన్.టి.యు.సి పై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని కార్మిక సంఘం నాయకులు కాంపల్లి సమ్మయ్య ప్రకటన ద్వారా తెలిపారు. కార్మికుల హక్కుల కోసం పోరాడే యూనియన్ ఐ.ఎన్.టి.యు.సి మాత్రమే అన్నారు. కార్మికులు, అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిందిగా కోరుతూ తమ సంఘం ముఖ్య నాయకుల బృందం సంస్థ చైర్మన్ అండ్ ఎండీ, డైరెక్టర్ పా లను కలిసే ప్రయత్నం చేసిందని అధికారులు అందుబాటులో లేరని తెలిపారు. ఈ సమస్యను వక్రీకరించి చేతకాని సంఘాలు సింగరేణి భవన్ ఐ.ఎన్.టి.యు.సి కబ్జాలో ఉందని తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. గతంలో సింగరేణి సంస్థను నిండా ముంచి ఏం.ఏం.డి.ఆర్ చట్టానికి అనుకూలంగా పార్లమెంట్ ఒప్పుకున్న నాయకుడు నేడు దిక్కులేని స్థితిలో ఉన్న కార్మిక సంఘానికి గౌరవ అధ్యక్షుడిగా మారడం విడ్డూరం అన్నారు. సంస్థ, కార్మికుల సంక్షేమం కోసం నిజాయితీగా, అంకితభావంతో పోరాడుతున్న ఐ.ఎన్.టి.యు.సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో నాయకులు మంత్రులను కలిసి ఎన్నికల హామీల అమలు కోసం కృషి చేస్తున్న వేళ తమ సంఘం పై అనవసర ఆరోపణలు చేస్తు తప్పుడు వార్తలు ప్రచారం చేసే వారికి కార్మికులు తగిన గుణపాఠం తప్పక చెబుతారని సమ్మయ్య అన్నారు.




# వేములవాడ రాజన్న ఆలయం వద్ద ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు

**నీలగిరి వార్త వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు ఆదివారం సెలవు దినం కావడంతో రాజన్న ఆలయం వద్ద అధిక సంఖ్యలో భక్తులు రావడం జరిగింది రాజన్న ఆలయం ముందు అంబేద్కర్ విగ్రహం ఎదురుగా నడిరోడ్డుపై పూల దుకాణం పెట్టుకున్న తోపుడు బండ్లను, దుకాణం దారులు రోడ్డుపై ముందుకు పెట్టడం వలన రాజన్న భక్తులకు ఇబ్బంది కలగడం జరుగుతుంది ఈ విషయాలను గమనించిన ట్రాఫిక్ ఎస్ఐ పూల తోపుడు బండ్లను, రోడ్డు మీదగా పెట్టుకున్న షాపు యజమానుల సామాన్లను సరి చేయించి రాజన్న భక్తులకు ఇబ్బంది కలగకుండా ట్రాఫీక్ ని క్లియర్ చేశారు రాజన్న భక్తులకు ఆటంకం కలగకుండా ట్రాఫిక్ క్లియర్ చేస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు ని పట్టణ ప్రజలు భక్తులు తదితరులు అభినందించారు.



# రాజన్న ఆలయం విస్తరణ పనులు వేగవంతం చేయాలి ప్రభుత్వ విప్

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ పనులు మరింత వేగవంతంగా చేపట్టాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు ఆదివారం సాయంత్రం ఆయన తన క్యాంప్ కార్యాలయంలో రాజన్న ఆలయం విస్తరణ పనులపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. వేములవాడకు వచ్చే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు కలగకుండా, దర్శన సౌకర్యాలు, మౌలిక వసతులు పకడ్బందీగా కల్పించాలని సూచించారు. ఆలయ విస్తరణ పనులు నిర్ణీత కాలవ్యవధిలో నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను కోరారు.ఈ సమావేశంలో ఆర్కిటెక్ట్ శ్రీ సూర్యనారాయణ మూర్తి, ఐఐటీ ప్రొఫెసర్ శ్రీ సుబ్రహ్మణ్యం, స్ట్రక్చరల్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, ఆర్ అండ్ బీ, బీఎస్సీ ఎస్సీ అధికారులు రాము, ఈఈ నరసింహ చారి, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి సపతినాయగం వల్లి నాయకం, ఈఈ దుర్గాప్రసాద్, ఆలయ ఈవో రమాదేవి, ఆలయ ఈఈ రాజేష్, డీఈలు రఘునందన్, మైపాల్ రెడ్డి, ఏఈఓ అశోక్ కుమార్, ఆలయ అర్చకులు చంద్రగిరి శరత్, మామిడిపల్లి శరత్తో పాటు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

- దేశాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం
- వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మహంకాళి చౌరస్తా వద్ద పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదని అది ఈ దేశ స్వాతంత్ర్య కాంక్షకు పుట్టిన ఒక గొప్ప ఉద్యమమని కొనియాడారు. 1885లో స్థాపించబడిన నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ దేశ సమగ్రత, లౌకికవాదం మరియు ప్రజాస్వామ్య విలువల కోసం అలుపెరగని పోరాటం చేస్తోందని వివరించారు. బ్రిటిష్ పాలన నుండి దేశానికి విముక్తి ప్రసాదించడమే కాకుండా స్వతంత్ర భారత నిర్మాణంలో నెహ్రూ నుండి మన్మోహన్ సింగ్ వరకు ప్రతి ఒక్కరూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని పేర్కొన్నారు. ముఖ్యంగా గాంధీ-నెహ్రూ కుటుంబం ఈ దేశం కోసం చేసిన త్యాగాలు వెలకట్టలేనివని కొనియాడారు. జవహర్‌లాల్ నెహ్రూ ఆధునిక భారతానికి పునాదులు వేస్తే, ఇందిరా గాంధీ గరీబీ హటావో నినాదంతో పేదరికంపై ఉక్కుపాదం మోపారని, దేశ సమగ్రత కోసం తన ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించారని గుర్తుచేశారు. ఆధునిక భారత నిర్మాతగా రాజీవ్ గాంధీ ప్రవేశపెట్టిన టెలికాం విప్లవం, కంప్యూటర్ విజ్ఞానం



వల్లే నేడు భారత్ ప్రపంచ సాఫ్ట్‌వేర్ రంగంలో అగ్రగామిగా నిలిచిందని తెలిపారు. 18 ఏళ్లకే యువతకు ఓటు హక్కు కల్పించి రాజకీయ చైతన్యాన్ని నింపారని, పంచాయితీ రాజ్ వ్యవస్థ ద్వారా గ్రామాలకు అధికారాన్ని కట్టబెట్టారని వివరించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు అధికారం కంటే ప్రజల సేవకే ప్రాధాన్యతనిస్తూ పార్టీని నడిపిస్తున్నారని కొనియాడారు ఇచట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

- వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు
- వేములవాడ సిరిసిల్ల ప్రధాన రహదారిపై డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం వద్ద ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు ఆధ్వర్యంలో ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని బ్రీత్ ఎనలైజర్ ద్వారా గుర్తించి చలాన్లు విధించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని వాహనాదారులను హెచ్చరించారు. ఇటీవల సిరిసిల్ల వేములవాడ ప్రధాన రహదారిపై పెరుగుతున్న ప్రమాదాల దృష్ట్యా తనిఖీలను ముమ్మరం చేసినట్లు ఎస్సై తెలిపారు. వారి వెంట ట్రాఫిక్ సిబ్బంది తదితరులు ఉన్నారు.







# కేంద్రం తీరుపై విరుచుకుపడ్డ దివిటి కృష్ణ
# - నాగిరెడ్డిపేటలో ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో పార్టీ జెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దివిటి కృష్ణ పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. గాంధీజీ పేరు తొలగించడం దారుణం: దివిటి కృష్ణ ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో దివిటి కృష్ణ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఉపాధి హామీ పథకం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించడం దేశ పితను అవమానించడమేనని ఆయన మండిపడ్డారు.

**దివిటి కృష్ణ ప్రసంగంలోని ముఖ్యాంశాలు:**

**- చారిత్రక వారసత్వం:**

"కాంగ్రెస్ పార్టీ అంటే కేవలం ఒక రాజకీయ పార్టీ కాదు, అదొక 140 ఏళ్ల ప్రస్థానం. దేశాన్ని నిర్మించిన పార్టీ కాంగ్రెస్" అని ఆయన పేర్కొన్నారు.

**- కేంద్రానికి హెచ్చరిక:**

ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును వెంటనే పునరుద్ధరించాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



**- కార్యకర్తలకు పిలుపు:**

పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు దివిటి కృష్ణ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మండల కమిటీ కోఆర్డినేషన్ సభ్యులు, వివిధ గ్రామాల అధ్యక్షులు మరియు భారీ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు. నాయకులంతా ఏకతాటిపై నిలబడి పార్టీని మరింత బలోపేతం చేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

# చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన ఎలిగేటి శ్రీకాంత్ రెడ్డి

- గ్రామ ప్రజల కష్టసుఖాల్లో ముందుండే యువ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి
- ఎంపీటీసీ టికెట్ ఆశిస్తూడ ప్రజల విశ్వాసంతో ముందుకు సాగుతున్న నాయకుడు

**రంగారెడ్డి జిల్లా నీలగిరివార్త డిసెంబర్ 29 చేవెళ్ల న్యూస్**

చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు ఎలిగేటి శ్రీకాంత్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక రాజకీయ పరిస్థితులు, గ్రామాభివృద్ధి అంశాలపై చర్చించినట్లు సమాచారం. తంగడపల్లి గ్రామంలో ఎలిగేటి శ్రీకాంత్ రెడ్డి మంచి పేరున్న నాయకుడిగా గుర్తింపు పొందారు. గ్రామంలో ప్రతి ఒక్కరినీ ప్రేమగా పలకరించే నైజం, అందరితో సన్నిహితంగా మెలగే స్వభావం ఆయన ప్రత్యేకత. గ్రామ ప్రజలు ఆయనను ఒక నాయకుడిగా కాకుండా తమ కుటుంబ సభ్యుడిలా భావిస్తారు. ఏ సమస్య వచ్చినా, ఏ అర్ధరాత్రి తలుపు తట్టినా "నేనున్నాను" అంటూ ముందుకు వచ్చే సేవాభావం శ్రీకాంత్ రెడ్డికి సొంతం. గ్రామ ప్రజల కష్టసుఖాల్లో ఎప్పుడూ భాగస్వామిగా నిలిచే వ్యక్తిగా ఆయనకు విశేషమైన ఆదరణ ఉంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ టికెట్ ఆశిస్తున్న శ్రీకాంత్ రెడ్డికి అవకాశం వస్తే, ఆయనను గెలిపించుకోవాలని గ్రామ ప్రజలు ఇప్పటికే మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారని స్థానికులు తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాజకీయాల్లో ముందుకు సాగుతున్న శ్రీకాంత్ రెడ్డి భవిష్యత్‌పై గ్రామంలో సానుకూల చర్చ కొనసాగుతోంది.




# కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవ వేడుక

## - చెత్తకుప్పల సాక్షిగా శిథిలమైన సంజయ్ గాంధీ విగ్రహం

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మందమర్రి పట్టణంలో శిథిలమైన సంజయ్ గాంధీ విగ్రహం కేంద్రంగా కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవ వేడుక నిర్వహించారు. ముందుగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నోముల ఉపేందర్ గౌడ్, సీనియర్ నాయకులు సోతుకు సుదర్శన్, పైడిమల్ల నర్సింగ్ మాట్లాడుతూ ఆంగ్లేయుల వలస పాలనలో సత్యం అహింస నినాదంతో ముందుకు సాగుతున్న తీరు గుర్తుచేసుకున్నారు. గుజరాత్ రాష్ట్రంలో ఉప్పు సత్యాగ్రహం దీక్ష చేస్తున్న సమయంలో ఆంగ్లేయుల లాఠీ దెబ్బలతో వందలాది మంది కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా గాయపడిన ఘటనలు రక్తసిక్తమైన రహదారులు దాడికి ప్రతి దాడి చేయకపోవడం కమిట్మెంట్ ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు నేర్పిన గొప్ప పాఠం అని అన్నారు. వెబ్ మిల్లర్ అనే జర్నలిస్ట్ కారణంగా ఆంగ్లేయుల పాశవికకాండ ప్రపంచ దేశాలకు తెలిసిందని, స్వేచ్ఛ వాయువుల పోరాటంలో అనేకమంది జర్నలిస్టుల సహకారం మరువలేనిదని అన్నారు. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులను దేశ వ్యాప్తంగా 75,000 మందిని అరెస్ట్ చేయడం జరిగిందని అన్నారు. మొక్కవోని దీక్ష ధైర్యంతో కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర పోరాటంలో క్రియాశీలకంగా వ్యవహరించిన ఘపకాలను గుర్తుచేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అనేక సంస్కరణలు చేసి నిరుపేదలకు భూమి పంపిణీ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి సొంతం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 141 సంవత్సరాల ప్రయాణంలో అంతులేని ప్రజల ప్రేమ అభిమానం పొందిందని అన్నారు. సోనియా గాంధీ అంటే త్యాగశీలి అని వారిది త్యాగాల కుటుంబం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీల్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గడ్డం రజిని, ఎండి ఇసాక్ చోటు, గుడ్ల రమేష్, మంకు రమేష్, సోతుకు ఉదయ్, కనకం రాజు, ఎండి పాషా, మంద తిరుమల్ రెడ్డి, ఎర్ర రాజు, బుర్ర ఆంజనేయులు గౌడ్, దరిపెల్లి స్వరూప, గోలేటి లక్ష్మి, యువజన కాంగ్రెస్ నాయకులు మహంతు అర్జున్, మాయ తిరుపతి, ముడారపు శేఖర్, తుంగ పిండి విజయ్, రాయబారపు కిరణ్, ఎండి జావిద్, కూకట్ల తిరుపతి, నార్లాపూర్ వెంకటేష్, సామ్యూల్, విజయ్, గట్ల సారంగపాణి, బెరవేణు రాజేష్, లక్ష్మణ్ గజ్జల, నరేష్, రేగుల శ్రీనివాస్, లక్ష్మణ్, ఆడెపు వేణు, పాపారావు, ఎండి షరీఫ్



తదితరులు పాల్గొన్నారు.

**చెత్తకుప్పల సాక్షిగా శిథిలమైన సంజయ్ గాంధీ విగ్రహం..**

1980 ప్రమాదవశాత్తు మృతి చెందిన సంజయ్ గాంధీ విగ్రహం నాలుగు దశాబ్దాల క్రితం అప్పటి కాంగ్రెస్ నాయకులు మార్కెట్ ఏరియాలో ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ నాయకుల నడుమ నాడు చోటుచేసుకున్న వర్గాలు వర్గ పోరాటాలతో గుర్తు తెలియని వ్యక్తులు సంజయ్ గాంధీ విగ్రహం ధ్వంసం చేశారు. మూడు దశాబ్దాలు గడుస్తున్న తమ అధినేత సంజయ్ గాంధీ నూతన విగ్రహం ఏర్పాటు చేయకపోవడం, శిథిలమైన విగ్రహానికి గుడ్డ ముక్క లేకపోవడంతో స్థానికంగా తీవ్ర అపకీర్తిని మూటగట్టుకుంది కాంగ్రెస్ పార్టీ అంటే అతిశయోక్తి కాదు. సంజయ్ గాంధీ విగ్రహం వద్ద బహిరంగ మూత్రశాల కేంద్రంగా, చిరు వ్యాపారాలు చెత్త పరివేయడం, ఇతర వ్యర్థాలతో నిండిపోయిన చెత్త కుప్పల సాక్షిగా ఆ విగ్రహం ఉండటం చేస్తే త్యాగాల కుటుంబం పట్ల ఎవరికి ఎంత గౌరవం ఉందో స్పష్టంగా కనిపిస్తుంది.

# కోడిపందాల స్థావరా పై పోలీసులు దాడి

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు మండలం కుమారదేవ గ్రామ శివారులో కోడిపందాలు జరుగుతున్నాయని సమాచారం పై కొవ్వూరు మండల ఎస్సై కె శ్రీహరి మరియు సిబ్బంది తో జరిపిన దాడులలో 5 గురు వ్యక్తులను రెండు కోళ్లు రెండు కత్తులు రు 1610 స్వాధీనం చేసుకున్నారు వారిని కొవ్వూరు రూరల్ పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేశారు. ఎస్సై శ్రీహరి మాట్లాడుతూ మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.



# ఎమ్మెల్యే మదన్ మోహన్ 'అంతరంగం'.. దూసుకొస్తున్న 'యువ తరంగం'!

- అత్యంత చిన్న వయసులో కళ్యాణి సర్పంచ్‌గా 'చూడ నవ్యా' సరికొత్త చరిత్ర

**నీలగిరివార్త - ఎల్లారెడ్డిప్రతినిధి:**

ఎల్లారెడ్డి మండలం మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విషయంలో రాజకీయాల్లో యువత పాత్ర పెరగాలన్న ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సంకల్పం క్షేత్రస్థాయిలో అద్భుత ఫలితాలను ఇస్తోంది. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో నూతన యువ నాయకత్వం ఉప్పెనలా దూసుకొస్తోంది. తాజాగా జరిగిన ఎన్నికల్లో ఎల్లారెడ్డి మండలం కళ్యాణి గ్రామ సర్పంచ్‌గా 'చూడ నవ్యా' అత్యంత చిన్న వయసులో, 584 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొంది సరికొత్త చరిత్రను సృష్టించారు.

**యువతపై ఎమ్మెల్యే మదన్ మోహన్ నమ్మకం:**

ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు గెలిచిన మొదటి రోజు నుంచే యువతకు కీలక బాధ్యతలు అప్పగించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆయన ఆలోచనలకు అనుగుణంగానే నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో విద్యావంతులైన

**యువతీ యువ కులు పగ్గాలు చేపట్టారు. ముఖ్యంగా:**

- తిమ్మాపూర్: సర్పంచ్‌గా ధరావత్ సోని నాయక్ ఏకగ్రీవ ఎన్నిక. (ఇక్కడ వార్డ్ మెంబర్ల సగటు వయస్సు 21-22 ఏళ్లు మాత్రమే ఉండటం విశేషం).

**- సోమిర్యాగడి తండా:**

సర్పంచ్‌గా మాలోత్ ప్రియాంక నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**-మూలన్ ఖేడ్:**

సర్పంచ్‌గా చంద్రశేఖర్ ఘన విజయం సాధించారు.

-సతేల్లి: సర్పంచ్‌గా చిన్నగోని రాధా విజయం.



-వెల్లుట్ల: సర్పంచ్‌గా కొయ్యల వినోద ఎన్నికయ్యారు. వీరంతా యువకులు అత్యంత చిన్న వయసుకలిగిన సర్పంచులు మరియునవ్యా గెలుపు - యువత మార్పుకు నిదర్శనంకళ్యాణి గ్రామంలో నవ్యా సాధించిన భారీ మెజారిటీ, ఎమ్మెల్యే మదన్ మోహన్ యువతకు ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనంగా నిలుస్తోంది. 21-22 ఏళ్ల వయసులోనే పాలనా పగ్గాలు చేపట్టడం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. "యువత రాజకీయాల్లోకి వచ్చి గ్రామ స్వరాజ్యం కోసం కృషి చేయాలి" అన్న ఎమ్మెల్యే ఆకాంక్షకు అనుగుణంగా, నేడు ఎల్లారెడ్డి నియోజకవర్గంలో యువ తరంగం సత్తా చాటుతోంది. నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ అనుసరిస్తున్న ఈ వ్యూహం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమైంది.

# పోలవరం ప్రాజెక్ట్ కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు : పోలవరం ప్రాజెక్టుకు అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలని కోరుతూ కొవ్వూరు ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆదివారం కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కు వినతిపత్రం అందజేశారు. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దుల సత్యనారాయణ మాట్లాడుతూ శాసనసభ్యులు ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారని ఈ డిమాండ్ కు మద్దతుగా కొవ్వూరు పట్టణంలో 200 మంది తో సేకరించిన సంతకాల పత్రాన్ని శాసనసభ్యులకు అందజేశామని ఆంధ్రప్రదేశ్ చరిత్రలో త్యాగానికి నిరాహార దీక్ష భాష గౌరవానికి ప్రతికగా నిలిచిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని అన్నారు. తరతరాలకు గుర్తుండిపోయల మహా ప్రాజెక్ట్ పోలవరం ప్రాజెక్టుకు పొట్టి శ్రీరాములు పేరు నామకరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ద్రిసభ్య కమిటీ సభ్యులు కంఠ మణి రామకృష్ణ. అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు నాళం శ్రీనివాసరావు ,,మట్టే ప్రసాద్,, మద్దుల సోమరాజు ,, కొల్లేపర శ్రీను,, వంకాయల శివరామకృష్ణ ,,గ్రంధి ప్రవీణ్,, కకిరాల వీరభద్రరావు,, కొత్త మాసవాసు ,, గ్రంధి శేషు,, కూరపాటి బుజ్జి,, మానేపల్లి రమేష్,, కంచర్ల ప్రసాద్,, కొల్లూరు సుబ్బారావు,, నాగు బండి గంగరాజు,, దేవత ప్రసాద్,, పెరుమళ్ళ వీరేశ్వర రావు ,,కాకి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



## కాపు నేతనేత ఆర్లపల్లి బోస్ కన్నుమూత

- తాళ్లపూడి కాపు సామాజిక వర్గ ప్రముఖ నాయకుడు ఆర్లపల్లి బోస్ మృతికి సంతాపం తెలిపిన రాష్ట్ర కాపు జేఏసీ మెంబర్ తోట రామకృష్ణ

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

టౌన్ హాల్ సీనియర్ సభ్యులు ఆర్లపల్లి బోస్ శనివారం తెల్లవారుజామున వయోభారంతో మరణించారు. రాజమండ్రి కి చెందిన ప్రముఖ కాపు నాయకుడిగా ప్రసిద్ధి. కాపుల సంక్షేమం కోసం విశేష కృషి చేసిన బోస్ మృతి పట్ల రాష్ట్ర కాపు జేఏసీ మెంబర్ తోట రామకృష్ణ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కాపుల అభ్యున్నతికి కాపు జాతి శ్రేయస్సుకి అహర్నిశలు శ్రమించిన వ్యక్తిని కోల్పోయామని అనేకమంది కాపు నాయకులు సంతాప వ్యక్తం చేశారు.



## టిడిపి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శిగా కళాధర్

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు తెలుగుదేశం పార్టీ తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి పార్లమెంట్ పార్టీ కార్యదర్శిగా కొవ్వూరు మండలం వేములూరు కి చెందిన సీనియర్ తెలుగుదేశం నాయకులు మరపట్ల కళాధర్ చక్రవర్తి మితులయ్యారు. ఈ సందర్భంగా కళాధర్ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిసి తనకు ఈ పదవి రావడానికి సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం దిసభ్య కమిటీ సభ్యులు కంఠ మణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి మాజీ మున్సిపల్ చైర్మన్ చిన్ని అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ ను మర్యాదపూర్వకంగా కలిసి తనకు ఈ పదవి రావడానికి సహకరించినందుకు అభినందనలు తెలిపారు. అనంతరం కళాధర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెండ్యాల అచ్యుత రామయ్య(అచ్చిబాబు)కి ధన్యవాదాలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కళాధర్ పేర్కొన్నారు.



# నకిలీ ఇసుక వే బిల్లుల పట్టివేత

- ప్రక్కిలంకలో తనిఖీలు వాహనాలు స్వాధీనం

- ఎడి మైన్స్ డీ ఫణి భూషణ్ రెడ్డి

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

తాళ్లపూడి జిల్లా గనులు భూగర్భ శాఖ , జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం ఆధ్వర్యంలో కలిసి శనివారం తెల్లవారుజామున సుమారు 1.30 గంటలకు ప్రక్కిలంక గ్రామంలో ఆకస్మిక సంయుక్త తనిఖీలు నిర్వహించడం జరిగిందనీ జిల్లా మైన్స్ అధికారి డి ఫణి భూషణ్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. ఈ తనిఖీల్లో ఇసుకను తరలిస్తున్న ఏపీ 39-0007, ఏపీ 37-6979 నంబర్లతో ఉన్న రెండు వాహనాలను గుర్తించి తనిఖీ చేయగా, డ్రైవర్లు చూపిన వే బిల్లులపై ఉన్న క్యూఆర్ కోడ్లను 'విజిలెన్స్ యాప్ ఫర్ సాండ్ బిల్స్' ద్వారా స్కాన్ చేయగా, యాప్‌లోను, ఆంధ్రప్రదేశ్ ఇసుక నిర్వహణ వ్యవస్థ ( ఏపీ ఎస్ ఎంఎస్) పోర్టల్‌లోను ఎటువంటి డిస్పాచ్ వివరాలు లభించలేదనీ గుర్తించడం జరిగింది. అదేవిధంగా, వే బిల్లులపై ముద్రించిన ఫాంట్ శైలి, ఏపీ ఎస్ఎంఎస్ డిస్పాచ్ యాప్ ద్వారా జారీ చేసే అసలు వే బిల్లుల ఫాంట్‌కు భిన్నంగా ఉండటంతో, సంబంధిత వే బిల్లులు నకిలీవిగా నిర్ధారణ చేయడం జరిగిందనీ తెలిపారు. ఈ నేపథ్యంలో సదరు రెండు వాహనాలను స్వాధీనం చేసుకొని, తాళ్ళపూడి పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు భద్రపరచుటకు అప్పగించామన్నారు. అలాగే, ప్రక్కిలంక%-%1 డిసిల్టేషన్ రీచ్‌లో డిసిల్టేషన్ చేసి ఇసుక రవాణాకు ఏజెన్సీగా ఎంపికైన 'ది గణేష్ బోట్స్మెన్ %డ% సాండ్ వర్కర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్' సంస్థ నకిలీ ఇసుక వే బిల్లులు జారీ చేసినట్లు గుర్తించడంతో, చట్ట ప్రకారం తగిన సెక్షన్ల కింద చర్యలు తీసుకునేందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని తాళ్ళపూడి పోలీస్ స్టేషన్ అధికారులను కోరారు. తదుపరి చర్యగా, సదరు సొసైటీకి కేటాయించిన శాండ్ సప్లై పాయింట్ లాగిన్ ఐడీని ఏపీ



ఎస్ఎం ఎస్ పోర్టల్‌లో బ్లాక్ చేయడం జరిగింది. ఇకపై ఏ ఇసుక రీచ్ ఏజెన్సీలు అయినా నకిలీ వే బిల్లులు జారీ చేసినట్లు తేలితే, సంబంధిత ఏజెన్సీని రద్దు చేయడమే కాకుండా, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా గనులు %డ% భూగర్భ శాఖ అధికారి హెచ్చరించారు. ఈ సంయుక్త ఆపరేషన్‌లో జిల్లా గనులు %డ% భూగర్భ శాఖ సర్వేయర్ పట్నాల శ్రీనివాస్, జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ ఎస్ఐ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ ఆరాధన మహోత్సవాలు






కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు మండలంవాడపల్లి గ్రామం నందు నిర్వర్తించిన క్రిస్మస్ ఆరాధన మహోత్సవము దైవజనులు బిషప్ డాక్టర్ బల్ల క్రిస్టియన్ పాలు అధ్యక్షతన క్రిస్టమస్ మహోత్సవము అతిరధుల గ్రామ ప్రజల సమక్షంలో ఘనంగా నిర్వహించారు బిషప్ డాక్టర్ బల్ల క్రిస్టియన్ పాలు మాట్లాడుతూ అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు క్రైస్తవ బోధనలు ప్రపంచానికి సేవా గుణాన్ని నేర్పించాయని అవి మనకు అనుసరణీయమని ఏసుక్రీస్తు బోధనలు మనకు ప్రేమ శాంతి త్యాగం సేవ భావాన్ని గుర్తుచేస్తాయన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు .ఎంపీపీకాకర్ల నారాయుడు టిడిపి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి మర్లపట్ల కళాధర్ చక్రవర్తి రాళ్లపల్లి చక్రవర్తి ప్రసాద్ మాస్టర్ మరియు గనులైన సేవకులు పాస్టర్ డేవిడ్ పాల్ పాస్టర్ జాన్సన్ జాషువా పాస్టర్ కృప పాల్ పాస్టర్ రాజు కాకర్ల నారాయణ మరల పట్ల కళా చక్రవర్తి కళా చక్రవర్తి క్రిస్మస్ జ్యోతిని వెలిగించిరి క్రిస్మస్ కేకును కట్ చేసిరి వారందరి సమక్షంలో 2026వ క్యాలెండర్ ని ఓపెన్ చేశారు. నాయకులు మాట్లాడుతూ అందరికీ క్రిస్మస్ శుభాకాక్షలు తెలియజేస్తూ ఏసుప్రభు కృపతో ప్రజలంతా ఆనందంగా ఉండాలని అన్నారు వచ్చినవారికి భోజన ఏర్పాట్లు చేశారుమరియు పేదలకు దుప్పట్లు బ్లాంకెట్స్ చారీస్ డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగినది. సండే స్కూల్ చిన్న పిల్లలకు గిఫ్ట్ ని అందచేయడం జరిగి ఉన్నది ఈ క్రిస్టమస్ ఆరాధన మహోత్సవము గ్రామ నాయకుల సమక్షములోనూ గ్రామ ప్రజల సమక్షములోనూ ఎంతో ఆనందంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాస్టర్లు దైవజనులు సేవకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మానవత స్వచ్ఛంద సేవా సంస్థ

## పలువురు ఆర్థిక సాయం

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

చాగల్లు-కొవ్వూరు మానవత స్వచ్ఛంద సేవాసంస్థ సమావేశం కలవలపల్లి గ్రామ దేవత ఆర్లమ్మ దేవాలయం ఆవరణలో ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో మ్నెదటిగా పూర్వపు , జిల్లా శాంతిరథాల కమిటీ చైర్మన్ అప్పాక రాంబాబు శివసాన్నిధ్యం పొందారు వారి పవిత్రమైన ఆత్మకు శాంతిని ప్రసాదించాలని ప్రార్థిస్తూ 2 నిమిషాలు మౌనం పాటించారు , మీనానగరం గ్రామానికి చెందిన వాకా ధనలక్ష్మి భర్త దుబాయిలో ఉద్యోగం చేస్తూ గుండె పోటుకు గురై శివైక్యం చెందడంతో వారి కుటుంబానికి రు5 వేలు క్యాష్ , కలవలపల్లి గ్రామానికి చెందిన దెందులూరి సుబ్బారావు కి కాళ్ళు చేతులు పడిపోయి దీనావస్థలో ఉన్న ఆయనకు మానవతా దృక్పథంతో రు.5 వేలు క్యాష్ , చాగల్లు గ్రామానికి చెందిన ఆశపు పోలేశ్వరి అనారోగ్యం కారణంగా మెడికల్ ఖర్చుల నిమిత్తం రు.5 వేల చెక్కును, చాగల్లు గ్రామం ఇందిరమ్మ కాలనీకి చెందిన గంజి మంగ అనారోగ్యంతో భాద పడుచున్నదని వారి కుటుంబ సభ్యులు మానవతాను ఆశ్రయించారు వారి కుటుంబానికి మానవతా దృక్పథంతో రు.5 వేల చెక్కును, కలవలపల్లి గ్రామానికి చెందిన మ్నెహమ్మద్ రహేబ్ గుండె ఆఫరేషన్ చేయించుకుని ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు కలవలపల్లి మానవత సభ్యులు యలమాటి శ్రీహరి ని ఆశ్రయించడంతో వారు మానవతా దృక్పథంతో రు.2500/- మరియు మానవత తరుపున రు.2500/- వెరసి రు.5 వేల చెక్కును ప్రధాన చేయడం




జరిగిందని ఈ సమావేశంలో 85 మంది సభ్యులు పాల్గొన్నారని, 23 సభ్యులు క్రొత్తగా జాయిన్ అయ్యారని నేటికి 1033 సభ్యులతో చాగల్లు-కొవ్వూరు మానవత జిల్లా, రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపును పొందిందని అధ్యక్షులు జుజ్జవరపు వెంకటకృష్ణ ప్రసాద్ తెలియజేశారు.

# ప్రతీభకు గుర్తింపు డాక్టర్ షేక్ మహబూబ్ వలికి సెల్యూట్ ఎచివర్స్ అవార్డు

మార్కాపురం డిసెంబర్ 28 నీలగిరి వార్త ప్రతినిధి.

ప్రకాశం జిల్లా :జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి కి సెల్యూట్ ఎచీవర్స్ హానరబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక సెల్యూట్ ఎచీవర్స్ అవార్డు లభించింది. న్యూఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత, హనీ బీ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పేరుగాంచిన డాక్టర్ రామ్ చందర్ సింగ్, మిస్ ఇండియా గ్లోబల్ దీప్తి తతోరియా మరియు ప్రముఖ బౌద్ధ మత గురువు సంయుక్తంగా డాక్టర్ షేక్ మహబూబ్ వలి కి అవార్డును అందజేశారు. అవార్డుతో పాటు ప్రత్యేక డాక్టర్ అవార్డును కూడా ప్రదానం చేశారు. సమాజంలో మార్పు కోసం చేస్తున్న నిరంతర సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇప్పటివరకు ఆయన అనేక జాతీయ, అంతర్జాతీయ అవార్డులు, సర్టిఫికెట్లు మరియు డాక్టరేట్ పట్టాలు పొందడం విశేషం. ఇటీవలే ప్రపంచ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ ద్వారా భారతదేశ ఉపాధ్యక్షులుగా డాక్టర్ షేక్ మహబూబ్ వలి కి బాధ్యతలు అప్పగించారు. అదేవిధంగా సివిల్ పబ్లిక్ వెల్ఫేర్



సర్వీస్, కరప్షన్ ఫ్రీ ఇండియా, యోగ్దానం సహారాసమితి సంస్థల తరపున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. ఈ అవార్డు ఆయన సేవలకు మరింత గుర్తింపుగా నిలిచిందని పలువురు అభినందనలు తెలియజేశారు.

# బీసీ విద్యార్థి లోకం బీసీ ఉద్యమానికి మద్దతు తెలియజేయాలి

**- బిసి కులాల ఉద్యమ పోరాట సంఘం రాష్ట్రసీనియర్ నాయకుడు కోడూరు చంద్రయ్య.**

**జన్నారం 28 డిసెంబర్ నీలగిరి వార్తా ప్రతినిధి**

బీసీ విద్యార్థులంతా బిసి ఉద్యమాలకు మద్దతు పలకాలని బీసీ సంఘం రాష్ట్ర సీనియర్ నాయకుడు కోడూరు చంద్రయ్య కొడుకుని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీ సీ విద్యార్థులందరూ చట్ట సభల్లోనూ విద్యా, ఉద్యోగాల్లో ప్రమోషన్లలో రిజర్వేషన్లు లేక విద్యావంతులైనప్పటికీ తాతల తరాల నుండి ఎంతో నష్టం పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి తరం వారు కూడా నష్టపోతున్నారని, ఈ పరంపర ఇలాగే కొనసాగనిస్తారా అని ప్రశ్నించారు. విద్య నేర్చుకోవడంలోనూ అగ్రవర్ణాల వారి విద్యార్థులతో పోటీ పడడంలో బీసీలు నేర్చుకోలేకపోతున్నారని, వాళ్లు ఆర్థికంగా బలవంతులు కాబట్టి వారు అన్ని సౌకర్యాలు కలిగి ఉండి అధిక డబ్బు వెచ్చించి కార్పోరేట్ పద్ధతిలో విద్యను పొందుతున్నారని పేర్కొన్నారు. బీసీ విద్యార్థులుఅరకొర డబ్బులతో విద్యను ఆ అగ్రవర్ణాల వారి విద్యార్థులను బీట్ చేయడానికి మీకున్న శక్తి సామర్థ్యాలు సరిపోవడం లేదని,అందువలన విద్య నేర్చుకోవడంలోనూ ఓడిపోతున్నారన్నారు. ఇక ఉద్యోగాల విషయంలో కూడా బీసీ విద్యార్థులు చదివిన చదువుకు విద్యకు తగిన ఉద్యోగము లభించే పరిస్థితి లేదని,కార్పొరేట్ కళాశాలలో యూనివర్సిటీలలో నేర్చుకున్న విద్యార్థులను వీరు తట్టుకో లేకపోతున్నారన్నారు. ఉద్యోగాల్లో కూడాపనికిరాకుండా పోతున్నారని, రాజకీయంగా కూడా కనీసం వార్డ్ మెంబర్,సర్పంచ్,ఎంపీటీసీ,జడ్పిటిసి,ఎమ్మెల్యే ఏదైనా పోటీ చేద్దాం అంటే రిజర్వేషన్లు లేక అందులోనూ అగ్రవర్ణాల నాయకులను తట్టుకోలేకపోతున్నారని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు చేశారు. ఇన్ని విధాలుగా బీసీ విద్యార్థులుతట్టుకోలేని జీవితంలో ఉన్న బీ సీ విద్యార్థులు ఇకనైనా కళ్ళు తెరిచి మీరు స్థానిక సంస్థల ఎన్నికలైన ఎం పి టి సి, జెడ్ పి టి సి ఎన్నికలలో ప్రతి జెనరల్ నియోజకవర్గము నుండి బీసీ అభ్యర్థి గెలిచే విధంగా ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని ప్రచారం చేసి సమర్ధుడైన బీసీ అభ్యర్థులను గెలిపించుకునే ప్రయత్నం చేయాలని కోరారు. ఓటు అనే ఆయుధం తోటే మనము పోరాటం చేయాలని,సమర్థుడైన బీసీలను మాత్రమే గెలిపించుకోవాలని, అమ్ముడుపోయే బీసీ అభ్యర్థులను కాదని, ఇతరుల పంచన బ్రతికే బీసీ నాయకులను దూరం కొట్టి, స్వతంత్ర భావాలు ఉండి మన బీ సీ కులాల వారి తరఫున పోరాటం చేయ సమర్థత గల అభ్యర్థులను మాత్రమే గెలిపించు కోవాలి. బీసీ కులాల వారి జనాభాలో కొందరు ఓటుకు డబ్బు తీసుకొని ఓటు వేసే అలవాటును మాన్పించాలన్నారు.ఒక్క 500 రూపాయలకు మన ఓటును అమ్ముకుంటే ఐదేళ్లు మనము ఆ గెలిచిన అభ్యర్థికి కట్టు బానిసగా మారిపోతున్నామని,ఆ అభ్యర్థులు ఇవాళ లక్షలు కుమ్మరిస్తారు, కానీరేపు వాళ్లంతా అగ్రవర్ణాల వారు వ్యాపారాలు పరిశ్రమలు కల నాయకులు కాబట్టి వాళ్ల వ్యాపారాల్లో ఇవన్నీటిని మళ్లీ సంపాదిస్తారని తెలియపరిచారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన నీరుకుల్ల సర్పంచ్ కాంపెల్లి సతీష్ కుమార్

**సుల్తానాబాద్ డిసెంబర్-28 నీలగిరి వార్తా ప్రతినిధి**

సుల్తానాబాద్ మండలం నీరుకుల్ల గ్రామంలో నూతనంగా ఎన్నికై, స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన, గ్రామ సర్పంచి కాంపెల్లి సతీష్ కుమార్, వార్డు సభ్యులు ముత్యం జ్యోశీల, దుగ్యాల భూం రావు,లు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలకు పరిష్కారం దిశగా కృషి చేయాలని అన్నారు. అనంతరం సర్పంచ్ కాంపెల్లి సతీష్ కుమార్ మాట్లాడుతూ, నీరుకుల్ల గ్రామాన్ని ప్రజల,సభ్యుల సహకారంతో అన్ని విధాల అభివృద్ధి చేస్తానని గ్రామంలో ఎటువంటి సమస్యలు లేకుండా పరిష్కరించే విధంగా కృషి చేస్తానని, దీనికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నీరుకుల్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు..





# వార్డు సభ్యులను సన్మానించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డి

**మెదక్ నీలగిరి వార్తా ప్రతినిధి డిసెంబర్ 28**

మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం చల్మెడ గ్రామానికి చెందిన వార్డ్ సభ్యులు తుడుం స్వామి, భూపాల్ గ్రామ పార్టీ అధ్యక్షులు బాబు,మాజీ ఎంపీటీసీ భాస్కర్ రావు ఆధ్వర్యంలో మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డిని వారి నివాసం హైదరాబాద్ కొంపల్లి లో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన వార్డు సభ్యులు తుడుము స్వామి భూపాల్ ను పద్మదేవేందర్ రెడ్డి శాలువాతో సన్మానించారు. వీరితోపాటు చల్మెడ బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.



# గోలగుండం గ్రామ సర్పంచ్ మాధవరం గోవర్ధన్ రావు కి కేటీఆర్ సన్మానం

**నాగర్ కర్నూల్, డిసెంబర్ 28, నీలగిరి వార్తా ప్రతినిధి**

తెలకపల్లి మండల పరిధిలోని గోలగుండం గ్రామ సర్పంచ్ మాధవరం గోవర్ధన్ రావు కి కేటీఆర్ సన్మానం చెసారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ బిజెపి పరిపాలన కన్న గ్రామపంచాయతీలో బిఆర్ఎస్సర్పంచ్ పరిపాలన బాగుండాలని గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సర్పంచ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.సర్పంచ్ వెంట మధనపూర్.గోలగుండం బిఆర్ఎస్ నాయకులు. కార్యకర్తలు ఉన్నారు.



# తెలంగాణ రాష్ట్ర కురుమ స్కిల్ ఎడ్యుకేషన్ కమిటీ మెరిట్ అవార్డు అందుకున్న నాప.హరిత

**కల్వకుర్తి డిసెంబర్ 28 న్రీలగిరి వార్తా ప్రతినిధి**

కల్వకుర్తి మండలము జిల్లెల్ల గ్రామానికి చెందిన. నాప హరిత తండ్రి నాప మల్లయ్య తెలంగాణ రాష్ట్ర కురుమ స్కిల్ ఎడ్యుకేషన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మెరిట్ అవార్డ్స్ అందుకోవడం జరిగింది, పోస్ట్ గ్రాడ్యుయేషన్ విభాగంలో మొదటి అవార్డ్ స్వీకరించి జిల్లెల్ల గ్రామానికి రాష్ట్ర స్థాయిలో మంచి పేరు తెచ్చిన నాప,హరిత ను గ్రామ సర్పంచ్ రాజేశ్వరి, రవి గౌడ్ . ఉప సర్పంచ్ ఎముక రవి అభినందిస్తూ గ్రామస్తులతో కలిసి సంతోషం వ్యక్తం చేశారు




# కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ విస్తరణ సన్నాహాక సమావేశం

**- కాంగ్రెస్ పునర్నిర్మాణంలో కార్యకర్తలే నిజమైన బలం**

**- రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షులు డా//రియాజ్-పార్టీ కోసం పని చేసే వారికే బాధ్యతలు - డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క.**

**జన్నారం 28 డిసెంబర్ నీలగిరి వార్తా ప్రతినిధి**

కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఆదివారం ఆసిఫాబాద్‌లో జిల్లా కార్యవర్గ విస్తరణ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశం డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అధ్యక్షతన జరగగా, జిల్లా అబ్జర్వర్, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షులు డా. రియాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, నియోజకవర్గం ఇంచార్జ్ అజ్మీర శ్యాంనాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమేత విశ్వనాథ్ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, కోశాధికారి, అధికార ప్రతినిధులు తదితర కీలక పదవుల భర్తీకి సంబంధించి పార్టీ శ్రేణుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.డా//రియాజ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణంలో కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. పార్టీ పట్ల నిబద్ధత, అనుభవం, ప్రజాసేవ దృక్పథం కలిగిన వారిని గుర్తించి బాధ్యతలు అప్పగిస్తామని తెలిపారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు.డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేయడమే కాంగ్రెస్ నాయకుల బాధ్యత అని చెప్పారు. వ్యక్తుల కోసం కాదు, పార్టీ కోసం పనిచేసే వారికే కార్యవర్గంలో స్థానం ఉంటుందని స్పష్టం చేశారు. సామాజిక సమతుల్యత పాటిస్తూ సీనియర్ నాయకులతో పాటు యువత, మహిళలకు సముచిత ప్రాధాన్యత ఇస్తూ కొత్త జిల్లా కార్యవర్గాన్ని రూపొందిస్తామని వెల్లడించారు.ఈ సమావేశానికి జిల్లా, మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యరు





# వెల్జాల్ లో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**నాగర్ కర్నూల్, డిసెంబర్ 28, నీలగిరి వార్తా ప్రతినిధి**

పరాయి పాలన బానిస సంకెళ్ల నుంచి దేశాన్ని విముక్తి చేసి, ప్రజాస్వామ్యం, సమానత్వం, సామాజిక న్యాయం అనే విలువలను పునాదిగా చేసుకొని దేశ ప్రజల సంక్షేమం కోసం పుట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. దేశ అభివృద్ధికి, ప్రజల హక్కుల పరిరక్షణకు నిరంతరం అంకితభావంతో పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ అని మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎం అంబాజీ, పి. అశోక్ బాబు, బి. నర్సింలు, ఎం. ఏ.అజీజ్, టి కృష్ణయ్య గౌడ్, ఏ రవీందర్ గౌడ్ , ఎండి యూసుఫ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డి. ఆరీఫ్, జి జనార్దన్ రెడ్డి, పి మహేందర్, వద్దే రాజు, సి.లింగం యాదవ్, సిహెచ్ లక్ష్మణ్, పి.విష్ణు, పి.ఐలయ్య యాదవ్, ఎం.అశోక్, బి మల్లేస్ యాదవ్, ఎం.ఏ.సయిద్, ఆస్తాబ్, లకు మల్ల శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు



# భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మన్ కి బాత్ కార్యక్రమం విక్షిస్తున

**నాగర్ కర్నూలు జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి**

**మండల బిజెపి పార్టీ నాయకులు తగరం ఉగ్ర నరసింహ,**

**మండల బిజెపి పార్టీ నాయకులు కావలి గోపాల్ నాయుడు**

**చిన్నంబావి మండలం న్రీలగిరి వార్తా ప్రతినిధి**

చిన్నంబావి మండల కేంద్రంలోని దూరదర్శన్ లో ప్రసారమయ్యే మాన్ కి బాత్ కార్యక్రమాన్ని తిలకిస్తున్న చిన్నంబావి మండల బిజెపి పార్టీ నాయకులు. ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొని ప్రసంగిస్తున్న మాన్ కి బాత్ కార్యక్రమాన్ని తిలకిస్తున్న చిన్నంబావి మండల బిజెపి పార్టీ నాయకులు కావలి గోపాల్ నాయుడు, తగరం ఉగ్ర నరసింహ మరియు నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి. భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దేశం యొక్క స్థితిగతులను దేశాన్ని ఎలా రక్షిస్తున్నాము, శత్రువుల బారి నుండి శత్రు దేశాల నుండి ఎలా ప్రజలను కాపాడుకుంటున్నాము. అని మన్ కీ బాత్ కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ పూస గుచ్చినట్టు వివరించడం జరిగింది. ఈ దేశంలో ప్రతి రాష్ట్ర భాష ఇతర రాష్ట్ర ప్రజలు నేర్చుకోవాలి అని అభివృద్ధి చెందాలని చెప్పారు. ఈ యొక్క మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించినవారు బిజెపి పార్టీ నాగర్ కర్నూల్ ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్ రెడ్డి, మండల బిజెపి పార్టీ నాయకులు కావాలి గోపాల్ నాయుడు, ఉగ్ర నరసింహ తగరం, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# టి ఈ టి పరీక్ష కు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలి

**నాగర్ కర్నూల్, డిసెంబర్ 28, నీలగిరి వార్తా ప్రతినిధి**

జనవరి మూడో తేదీ నుంచి ప్రభుత్వం నిర్వహిస్తున్న టెట్ పరీక్షకు ప్రభుత్వం ఆన్ డ్యూటీ సౌకర్యాన్ని కల్పించాలని జిల్లా పిఆర్టియు తెలంగాణ అధ్యక్షులు లక్ష్మీనారాయణ ప్రధాన కార్యదర్శి ఎస్ సాయి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సొంత జిల్లా కేంద్రాలలో కాకుండా రాష్ట్ర రాజధానిలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం, అట్టి కేంద్రాలు కూడా రవాణా సదుపాయాలు లేని సుదూర కళాశాలలో పరీక్షలు నిర్వహించడం, ఎంతవరకు సమంజసం అని, అదేవిధంగా సుమారుగా 70 వేల మంది ఉపాధ్యాయులు పేపర్ వన్, పేపర్ టు పరీక్షలు రాస్తున్నారు. మీరు వయోభారంతో సుదూర ప్రయాణం చేయడం మరియు చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఇబ్బందులు పడుతున్నారు. పదవీ విరమణకు దగ్గర్లో ఉన్నవారికి ఆన్లైన్ విధానంలో పరీక్షలు నిర్వహించడం సమంజసం కాదని, వీరికి మ్యానువల్ పద్ధతిలో పరీక్షలు నిర్వహించాలని సంఘపక్షాన డిమాండ్ చేస్తున్నాం. కంప్యూటర్ పై పరిజ్ఞానం లేని ఉపాధ్యాయులు ఆన్లైన్లో పరీక్షలు రాయడం ఎంతవరకు సమంజసం అని, అదేవిధంగా క్వాలిఫైయింగ్ మార్కులు అందరి ఉపాధ్యాయులకు సమానంగా ఉండాలని , కొన్ని సామాజిక వర్గాలకు క్వాలిఫై విధానం ఎక్కువ, మరి కొందరికి తక్కువ నిర్ణయించడం సరైన పద్ధతి కాదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా టెట్టు పరీక్షా కేంద్రాన్ని 33 జిల్లాలలో ఏర్పాటు చేయాలని కోరారు.